




APTEL RNI NO: 62061/2015

# వార్తావళి

తెలుగు దినపత్రిక








విశాఖపట్నం : శుక్రవారం 28 ఆగస్ట్ 2020 ఎడిటర్ : బులుసు వెంకట సుబ్రహ్మణ్యం VAARTAVALI TELUGU DAILY పేజీలు : 8 రూ. 1.00 సంపుటి 5 సంచిక 192


## అమరావతి రైతులకు రూ. 158 కోట్లు విడుదల



**అమరావతి, వార్తావళి, ఆగస్ట్ 27 :** అమరావతి ప్రాంత రైతులకు వార్షిక కౌలు, రెండు నెలల పెన్షన్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసింది. వార్షిక కౌలు కింద రూ.158 కోట్లతో పాటు రెండు నెలల పెన్షన్ 9.73 కోట్లను ఆయా రైతుల అకౌంట్లలో జమ చేయనుంది. ఈ మేరకు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భూ సమీకరణలో భాగంగా భూములు ఇచ్చిన అమరావతి రైతుల బ్యాంకు అకౌంట్లలో ఈ సొమ్ము జమ అవుతుందని పేర్కొన్నారు. అమరావతిలో రాజధానికి భూములిచ్చిన రైతులకు కౌలు ఇవ్వలేదని ప్రజలకు రెచ్చగొడుతూ నిరసనకు దిగిన ప్రతిపక్ష నేతల తీరుపై మంత్రి బొత్స సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము బుధవారమే అర్హులైన రైతుల బ్యాంక్ అకౌంట్‌లో డబ్బులు జమ చేశామని... అయితే కొన్ని సాంకేతిక సమస్యల వల్లే ఆలస్యం జరిగిందని స్పష్టం చేశారు. ఈ విషయం తెలిసి కూడా ప్రతిపక్ష నాయకులు రైతులను రెచ్చగొడుతున్నరని మండిపడ్డారు. అదే విధంగా భూహక్కు పత్రాలను అమ్ముకున్న రైతులకి కౌలు చెల్లింపులు జరగవని బొత్స ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన సర్వే జరుగుతోందని.. అదే విధంగా అమరావతి కౌలు రైతులకు పెన్షన్ ఐదువేల రూపాయిలకి పెంచాలని ప్రభుత్వం భావించిందని తెలిపారు. కానీ ప్రతిపక్షాలు కోర్టుకు వెల్లడంతో సాధ్యపడలేదన్నారు. అందుకే ఈ దఫా 2500 రూపాయలే చెల్లించడం జరిగిందని స్పష్టం చేశారు. ఇక 30 లక్షల మందికి ఇళ్లపట్టాలు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధమైనప్పటికీ... పట్టాలను పంపిణీ చేయకుండా ప్రతిపక్షం కోర్టుకు వెళ్లి అడ్డుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదవారికి లబ్ధి చేకూరేలా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని.. దయచేసి వాటికి అడ్డు పడవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రజా సంక్షేమ పథకాలకు అడ్డుపడితే.. ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. గత టీడీపీ సర్కారు హయాంలో రాజధాని నిర్మాణం కోసం 29 గ్రామాల రైతుల నుంచి భూములు సేకరించినప్పుడు ఇచ్చిన రాయితీలు, పరిహారం కంటే అధిక ప్రయోజనాలు కల్పిస్తామని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే.

## చంద్రబాబు భజన మానుకోండి

### అమర్‌నాథ్



**తాడేపల్లి, వార్తావళి, ఆగస్ట్ 27 :** పరిపాలన వికేంద్రీకరణ, సీఆర్‌డీఏ రద్దు చట్టాలపై సుప్రీంకోర్టు తీర్పును చంద్రబాబు ఎల్లో మీడియా వక్రీకరించి రాస్తోందని అనకాపల్లి ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. త్వరగా కేసు పూర్తి చేయాలన్న సుప్రీం వ్యాఖ్యలను వక్రీకరి స్తున్నారని మండిపడ్డారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పత్రిక విలువలను ఎల్లో మీడియా కాలరాస్తూ ఉత్తరాంధ్ర రాయ లసీమ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే విధంగా వార్తలు రాయడాన్ని ఆయన ఖండించారు. మూడు రాజధానుల ప్రక్రియ ప్రారంభించి నప్పటి నుంచి ఏదో ఒక రూపంలో అడ్డుకో వాలని ఎల్లో మీడియా చూస్తోందని, ప్రజలు ఆకాంక్షకు అనుగుణంగా సీఎం జగన్ నిర్ణయం తీసుకుంటే కుట్రలు కుతంత్రాలు చేస్తోందని మండిపడ్డారు. ఎల్లో మీడియా ఫోర్త్ ఎస్టేట్ కిందకు రాదు ఎల్లో ఎస్టేట్ కింద వస్తుందని, ఇప్పటికైనా చంద్రబాబు భజన మానుకోవాలని హితవు పలికారు. వైజాగ్‌లో పరిపాలన రాజధాని, కర్నూల్‌లో న్యాయ రాజధాని ఏర్పాటు చేస్తే చంద్రబాబుకు వచ్చిన నష్టం ఏంటని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రం కోసం వైఎస్ జగన్ ఆలోచన చేస్తే చంద్రబాబు అమరావతిలో రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం ఆధారాలు లేని ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. 14 నెలల కాలంలో సంక్షేమం కోసం 60 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మినహా దేశంలో మరొకరు లేరని పేర్కొన్నారు. ప్రపంచంలో ఎక్కడ ప్రమాదం జరిగిన విశాఖపట్నంకు ముడి పెడుతుండటం ఏంటని అమర్‌నాథ్ సూటిగా ప్రశ్నించారు.

## ఉండవల్లికి కరోనా :

### హెూం ఐసోలేషన్‌లోనే?



మాజీ పార్లమెంట్ సభ్యుడు ఉండవల్లి అరుణ కుమార్‌కి కరోనా సోకింది. రెండు రోజులుగా జ్వరంతో బాధపడుతూ ఉండటంతో ఆయన స్వాబ్ టెస్ట్ చేయించుకున్నారు. అందులో పాజిటివ్ గా నిర్ధారణ కావడంతో హెూమ్ ఐసోలేషన్ లో ప్రముఖ వైద్యుల పర్యవేక్షణలో ఉండిపోయారు. ఆయన భార్య కు టెస్ట్ చేయించగా నెగిటివ్ గా నిర్ధారణ అయ్యింది. కరోనా వచ్చిన నాటినుంచి ప్రజలను చైతన్యం చేయడంలో ప్రసార మాధ్యమాల ద్వారా ఆయన కృషి చేశారు. అలాగే ప్రతి నెల పెట్టే మీడియా మీట్ లను కూడా రద్దు చేసి కరోనా తగ్గాక రాజకీయ విశ్లేషణలు చేస్తానని గత నెల ప్రకటించారు. జాగ్రత్తలు పాటించినా వైరస్ సోకకుండా ఎన్నో జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు గత ఆరునెలలుగా ఆయన ఇంటి దగ్గరే ఉంటూ అన్ని నియమాలు పాటించినా కరోనా రావడం ఆయన మిత్రులను ఆశ్చర్య పరుస్తుంది. ఉండవల్లి అరుణ కుమార్ కు పాజిటివ్ అన్న వార్త బయటకు రావడంతో వేలమంది ఆయన అభిమానులు ఫోన్ లు మెసేజ్ లు చేస్తూ ఉండటంతో ఆయన ఆందోళన చెందవద్దని కోరుతున్నారు. త్వరలోనే కోలుకుని ప్రజల ముందుకు వస్తానని వైరస్ పట్ల అప్రమత్తంగా ప్రతిఒక్కరు ఉండాలని విజ్ఞప్తి చేశారు. కొద్ది రోజులు ఫోన్ లు చేయవద్దని సన్నిహితులను కోరుతున్నారు ఉండవల్లి అరుణ్ కుమార్. తూర్పుగోదావరి జిల్లా లో వైరస్ మహమ్మారి విలయతాండవం చేస్తున్నా రికవరీ రేటు కూడా అధికంగానే ఉంది.

## అనంత హైవేపై రూ.500నోట్లు..



కరెన్సీ నోట్లకు అనంత జిల్లాకు లింకు ఈ మధ్యన పెరిగిపోతోంది. ఇటీవల కాలంలో ఆ జిల్లా పేరుతో కరెన్సీ నోట్ల ఉదంతాలు రెండు..మూడుచోటు చేసుకున్నాయి. ఏపీకి చెందిన అధికారపార్టీకి చెందిన ఎమ్మెల్యే స్టిక్కర్ ఉన్న వాహనంలో భారీగా నగదులభించటం ఒకటైతే.. ఇటీవల అనంతపురం బస్టాండ్ లో రూ.10లక్షల నగదుతో ఉన్న ఒక బ్యాగును పోలీసులు గుర్తించటం తెలిసిందే.ఈ రెండు ఉదంతాలకు భిన్నమైన పరిస్థితి తాజాగా చోటు చేసుకున్నట్లు చెబుతున్నారు. అనంత జిల్లాలోని రాయదుర్గం మండలంలోని జాతీయ రహదారిపై రూ.500 నోట్లు భారీగా పడి ఉన్నట్లుగా చెబుతున్నారు. ఈ సమాచారాన్ని అందుకున్న స్థానికులు.. పెద్ద ఎత్తున చేరుకొని.. ఎవరికి దొరికినంత వారు ఏరేసుకు వెళ్లినట్లుగా చెబుతున్నారు. రోడ్ల మీద పడిన నోట్లు అన్ని రూ.500 నోట్లేనని చెబుతున్నారు. కరెన్సీ నోట్ల భారీగా రోడ్డు మీద పడి ఉన్నాయన్న విషయాన్ని తెలుసుకున్న బొమ్మకపల్లి.. 74 ఉడేగోళం గ్రామస్తులు ఎగబడి మరీ ఏరుకున్నట్లుగా చెబుతున్నారు. ఈ నోట్ల విలువ దాదాపు రూ.10లక్షల వరకు ఉండొచ్చన్న అంచనా వినిపిస్తోంది. రోడ్ల మీద నోట్ల కట్టల సమాచారాన్ని అందుకున్న రాయదుర్గం పోలీసులు.. అసలేం జరిగిందన్న సమాచారాన్ని సేకరించే పనిలో పడ్డారు స్థానిక పోలీసులు. ఇంతకీ ఈ నోట్లు రోడ్డు మీద ఎందుకు పడ్డాయి? దీని వెనుక ఎవరున్నారు? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది. నోట్లు ఏరుకున్నట్లుగా చెబుతున్న ప్రజలు ఇప్పుడు గమ్మున ఉండటం ఈ మొత్తం ఎపిసోడ్ కు అసలు ట్విస్టుగా చెబుతున్నారు.


త్వరలో 'వార్తావళి' తెలుగు దినపత్రిక యూ ట్యూబ్ చానల్ ప్రారంభమవుతుంది. ఎపిలో వివిధ జిల్లాల్లో, నియోజకవర్గాల వారీగా విలేకరులు కావెలెను.

యూ ట్యూబ్ చానల్‌లో పనిచేయుటకు ఆసక్తి గల అభ్యర్థులు కావలెను.

bulusu555@gmail.com మెయిల్‌కి తమ బయోడాటా పంపించగలరు.


## విమానాల్లో వచ్చే ప్రయాణికులకు మార్గదర్శకాలు



**అమరావతి, వార్తావళి, ఆగస్ట్ 27 :** కోవిడ్-19 నేపథ్యంలో విదేశాల్లో ఉన్న భారతీయులను తిరిగి రప్పించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా వందే భారత్ మిషన్ పేరుతో విమానాలను నడుపుతోంది. ఈ వందే భారత్ మిషన్ ద్వారానే విదేశాల్లో ఉన్న వారిని సొంత ప్రదేశాలకు తిరిగి వచ్చేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తోంది. ఆగస్టు 24వ తేదీ నాటికి కేంద్ర ప్రభుత్వం వందే భారత్ మిషన్ ద్వారా 11,82,129 మంది ప్రయాణీకులను రప్పించింది. ఈ నేపథ్యంలో వందే భారత్ మిషన్ ఎయిర్ ట్రాన్స్ పోర్ట్ బబుల్ విమానాల్లో ప్రయాణం చేసే వారికి కేంద్ర పౌర విమానయాన శాఖ కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. ప్రయాణానికి ఏ వర్గానికి చెందిన వారు అర్హులు అనేదాన్నికేంద్ర హెూం మంత్రిత్వ శాఖ నిర్ణయిస్తుంది.విదేశీ ప్రయాణాలకు అర్హులైన వర్గానికి చెందిన వారి జాబితా పౌర విమానయాన మంత్రిత్వశాఖ వెబ్ సైట్ లో ఉంచుతారు.అలాంటి వ్యక్తులు అవసరమైన పత్రాలు పౌరవిమానయాన శాఖకు లేదా సంబంధిత అధీకృత ఏజెన్సీకి దరఖాస్తు చేసుకుంటారు. ప్రయాణం పౌరవిమానయాన శాఖ అనుమతించిన నాన్ షెడ్యూల్డ్ విమానాల్లోనే ప్రయాణం చేయాల్సి ఉంటుంది. విదేశీ ప్రయాణానికి వెళ్లే నౌకలపై పనిచేయాలనుకునే భారత నావికులు, సిబ్బంది తమ యాజమాన్యాలు ఏర్పాటు చేసిన విమానాలు లేదా పౌర విమానయాన శాఖ నడిపే నాన్ షెడ్యూల్డ్ విమానాల్లో ప్రయాణించాల్సి ఉంటుంది. ప్రయాణ ఖర్చులను ప్రయాణికులే భరించాలి. ప్రయాణికులందరూ థర్మల్ స్కానింగ్ చేయించుకోవడం తప్పనిసరి. ఎలాంటి లక్షణాలు లేని వారిని మాత్రమే ప్రయాణానికి అనుమతిస్తారు. విమానంలో ప్రయాణిస్తున్న సమయంలో విమాన సిబ్బంది, అందరు ప్రయాణికులు మాస్కులు ధరించడంతోపాటు చేతులను పరిశుభ్రంగా ఉంచడం లాంటి నిబంధనలు పాటించడం తప్పనిసరి. అన్ని ఎయిర్ ట్రాన్స్పోర్ట్ బబుల్స్ ప్రయాణికుల వివరాలు ఆయా విమానయాన సంస్థలు సిద్ధం చేసి ఆయా రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాలకు ఒక కాపీతో సహా సంబంధిత భారత రాయబార కార్యాలయాలకు పంపాలి. విదేశాల నుంచి వస్తున్న అన్ని విమానాలు/ నౌకల వివరాలు కనీసం రెండు రోజుల ముందుగా విదేశాంగ మంత్రిత్వ శాఖ, పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆన్లైన్ లో ప్రచురించాల్సి ఉంటుంది. ప్రయాణికులందరూ తమ ప్రయాణానికి తామే బాధ్యులమని హామీ పత్రం సమర్పించాల్సి ఉంటుంది. విమానాలు, నౌకల్లో ప్రయాణిస్తున్న సమయంలో విమాన సిబ్బందితోపాటు ప్రయాణికులు అందరూ మాస్కులు ధరించడం, చేతుల పరిశుభ్రత పాటించడం తప్పనిసరి. దేశ సరిహద్దుల ద్వారా ప్రవేశించే ప్రయాణికులు కూడా ఇదే తరహా నిబంధనలు పాటించాలి. ఆరోగ్య మంత్రిత్వశాఖ జారీ చేసిన అన్ని నిబంధనలు, క్వారంటైన్ మార్గదర్శకాలు పాటించాలి.








పాఠకులకు విజ్ఞప్తి

www.vaartavali.com వెబ్‌సైట్‌లో ఈ నెల 31వ తేదీనుంచి వార్తావళి దినపత్రిక ఇంటర్నెట్ పేపర్ వస్తుందని చెప్పడానికి వార్తావళి దినపత్రిక యాజమాన్యం తెలియపరుస్తున్నది. ఈ అవకాశాన్ని పాఠకులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరుతున్నాము.


## బ్రాడ్ బ్యాండ్ సేవలు మరింత సులభతరం

**అమరావతి, వార్తావళి, ఆగస్ట్ 27 :** కోవిడ్ -19 వైరస్ ని అన్ని విధాలా ఎదుర్కొంటున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాజాగా మరో వినూత్న నిర్ణయం తీసుకుంది. కరోనా కారణంగా వివిధ రాష్ట్రాల నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా ఏపీకి వచ్చిన సాఫ్ట్ వేర్ 'టెక్కీ'లు, ఉద్యోగుల కోసం బ్రాడ్ బ్యాండ్ సేవలు విస్తరించాలని రాష్ట్ర ఐటి శాఖామంత్రి శ్రీయుతులు మేకపాటి గౌతం రెడ్డి నిర్ణయించారు. ముఖ్యంగా మన దేశంలోనే వివిధ ప్రాంతాల్లో పని చేస్తున్న సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు, వివిధ విభాగాల్లో పనిచేసే ఉద్యోగులు కరోనా బారిన పడకుండా సురక్షితంగా ఉండవచ్చని... ఒకవేళ కరోనా సోకినా కూడా ఏపిలో ఉంటే వైద్య సేవలు ప్రభావవంతంగా అందుతాయన్న ఉద్దేశంతో స్వంత రాష్ట్రానికి వచ్చి వారి వారి ఇంటి నుంచే తమ ఉద్యోగ విధులు నిర్వహిస్తున్నారు. ఈవిధంగా వర్క్ ఫ్రం హెూమ్ చేస్తున్న సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు, వివిధ హెూదాలో పనిచేసే ఉద్యోగులు ఇంటర్నెట్ సేవల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంగతి ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ఉద్యోగులకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా వారికి బ్రాడ్ బ్యాండ్ సేవలు అందుబాటులోకి తేవాలని ఏపీ సర్కార్ నిర్ణయించింది. ఈ బ్రాడ్ బ్యాండ్ సేవలు కావాలనుకునే వారు https://broadband. apit.ap.gov.in లింకు ద్వారా సంప్రదించవచ్చు. సంబంధిత అధికారులు మీతో సంప్రదించి సత్వరమే సేవలు అందిస్తారు.

## ప్రైవేట్ ల్యాబ్స్‌లో కరోనా టెస్ట్ ధరల తగ్గింపు



**అమరావతి, వార్తావళి, ఆగస్ట్ 27 :** ప్రైవేట్ ల్యాబ్స్‌లో కరోనా టెస్ట్ ధరలను కుదిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ప్రభుత్వం పంపిన శాంపిల్స్ టెస్ట్ కు 2400 రూపాయలు ఉన్న ధరను 1600 రూపాయలకు కుదిస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. ప్రైవేట్‌గా ల్యాబ్స్ లో టెస్ట్ కోసం గతంలో నిర్దేశించిన 2900 రూపాయల ధరను 1900 కుదిస్తూ ఏపీ వైద్య ఆరోగ్యశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. టెస్ట్ కిట్లు పెద్ద ఎత్తున అందుబాటులోకి రావటంతో కిట్ల ధర తగ్గిందని ప్రభుత్వం వెల్లడించింది. తగ్గిన ధరల ద్వారా వచ్చే ప్రయోజనాలను ప్రజలకు అందించడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఏపీ సర్కార్ ఉత్తర్వుల్లో వెల్లడించింది.


విలేకరులు కావలెను

'వార్తావళి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు పశ్చిమగోదావరి, అనంతపురం, విశాఖ పశ్చిమం, తూర్పు, పాడేరు, అరకు ప్రాంతాల్లో నియోజకవర్గాల వారీగా జిల్లా ఇన్‌చార్జ్‌లుగా కమీషన్ పద్ధతిలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను. ఆసక్తి గల వారు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

7032034001, 8500159006

# హత్యకేసులో భారత అథ్లెట్ అరెస్ట్



**వాషింగ్టన్:** భారత్ తరపున ఆసియా క్రీడల్లో కాంస్యపతకం సాధించిన అథ్లెట్ ఇక్బాల్ సింగ్ అమెరికాలో జరిగిన హత్యకేసులో అరెస్టు అయ్యారు. తన భార్య, తల్లిని హత్య చేసినట్లు ఇక్బాల్ అంగీకరించాడని స్థానిక మీడియాలో కథనాలు వస్తున్నాయి. 62ఏళ్ల ఇక్బాల్ డెల్వార్ కౌంటీలో నివాసం ఉంటున్నారు. ఆయన ఆదివారం పోలీసుల ఎదుట నేరాన్ని అంగీకరించాడు. ఆదివారం పోలీసులు ఇక్బాల్ ఇంటికి వెళ్లేసరికి అతని శరీరంపై కత్తిగాట్లు ఉన్నాయి. విపరీతంగా రక్తం కారుతోంది. అదే ఇంట్లో రెండు మృతదేహాలు దొరికాయి. సింగ్‌కు అయిన గాయాలు సొంతంగా చేసుకొన్నవే అని పోలీసులు తెలిపారు. క్రూరంగా హత్య చేయడం వంటి అభియోగాలాను మోపి అతడిపై కేసు నమోదు చేశారు. నేరాల తీవ్రత చూస్తే బెయిల్ కూడా వచ్చే అవకాశం లేదు. సింగ్ ఇంట్లో వారిద్దరిని హత్య చేశాక.. తన కుమారుడికి ఫోన్ చేసి..“ వారిద్దరిని చంపేశాను. మీ అమ్మ.. నానమ్మని హత్యచేశాను. పోలీసులను వచ్చి అరెస్టు చేయమని చెప్పు” అని పేర్కొన్నాడు. హత్యకు గల కారణాలు తెలియలేదు. ఇక్బాల్ 1983లో కువైట్‌లో జరిగిన ఆసియా అథ్లెటిక్ ఛాంపియన్ షిప్‌లో షాట్‌పుట్‌లో కాంస్యపతకం సాధించాడు. ఆ తర్వాత అతడు అమెరికా వెళ్లి స్థిరపడ్డాడు.

## “మనిషి కాదు... పశువు కూడా కాదు”



**క్రైస్ట్‌చర్చ్:** న్యూజిలాండ్ ప్రార్థనా స్థలాలపై దాడిచేసి 51 మంది ప్రాణాలు బలిగొన్న ఘటనలో నిందితుడిపై న్యాయస్థానంలో మూడోరోజు విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా మృతుల బంధువులు, క్షతగాత్రులు తమ సాక్ష్యాలను నమోదు చేసేందుకు క్రైస్ట్‌చర్చ్‌లోని కోర్టుకు హాజరయ్యారు.మార్చి 15, 2019 నాటి భయానక ఘటనలో చనిపోయిన మూడు సంవత్సరాల చిన్నారి మక్కాద్ ఇబ్రహీం తండ్రి ఆడెన్ దిరియే కూడా వీరిలో ఉన్నారు. టారాంట్ చేసిన మారణకాండను తను ఎన్నటికీ క్షమించనని.. అతని కోసం మరింత కఠిన శిక్ష (మరణానంతరం) వేచి ఉందని దిరియే ఆక్రోశం వ్యక్తం చేశారు. బ్రెంటన్ టారాంట్ తన కుమారుడినే కాకుండా పూర్తి న్యూజిలాండ్‌నే హతమార్చినట్టని అయన అభిప్రాయపడ్డారు. “నువ్వు అనుకున్నట్టుగా నీ దుర్మార్గం, ద్వేషం నెగ్గలేదు. దానికి బదులుగా క్రైస్ట్‌చర్చ్ సమాజం మొత్తం ఏకమైంది. మేమందరం కలిసి శాంతియుతమైన దేశాన్ని మళ్లీ సృష్టించుకుంటాం.” అని ఆయన నిందితుడిని ఉద్దేశించి అన్నారు.

## వివాదంలో మెలానియా ట్రంప్!



**వాషింగ్టన్:** అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, రెండోసారి అత్యున్నత పీఠాన్ని చేజిక్కించుకోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పోటీపడుతున్న సమయంలో ఆయన కుటుంబం వివాదంలో చిక్కుకుంది. ఆయన సతీమణి, ప్రథమ మహిళ మెలానియా ట్రంప్.. అధ్యక్షుడు, ఆయన పెద్ద కుమార్తె ఇవాంక ట్రంప్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేసినట్లు వార్తలు వెలువడ్డాయి. ‘మెలానియామి: ది రైజ్ అండ్ ఫాల్ ఆఫ్ మై ఫ్రెండ్‌షిప్ విత్ ఫస్ట్ లేడీ’ అనే పుస్తకంలో తన సవతి పిల్లలు ముఖ్యంగా ఇవాంకపైన ఆమె తీవ్ర ఆసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ పుస్తక రచయిత్రి ఒకప్పటి మెలానియా స్నేహితురాలు స్టెఫానీ విన్‌స్టన్ వాకాఫ్. ఆమెకు తెలీకుండా ఆ వ్యాఖ్యలను స్టెఫానీ రికార్డు చేసినట్లు ఆ దేశ మీడియా రిపోర్టర్ యాషర్ ఆలీ వెల్లడించారు. దానికి సంబంధించి ఆయన వరస ట్వీట్లు చేశారు.ట్రంప్ గురించి కూడా వ్యాఖ్యలు చేసినప్పటికీ, వాటిని బహిర్గతం చేయలేదని రాసుకొచ్చారు. ఈ విషయాలను పుస్తకంతో సంబంధం ఉన్న కొందరు వ్యక్తులు ధ్రువీకరించారని వెల్లడించారు. అయితే ఈ విషయాలపై సమాచారం ఉంది కానీ, ఏ వ్యాఖ్యలు చేశారో స్పష్టత లేదని తెలిపారు. కాగా, మెలానియా తన భర్త ట్రంప్ అధ్యక్షుడిగా సాధించిన విజయాలను రిపబ్లికన్ నేషనల్ కన్వెన్షన్‌లో మంగళవారం రాత్రి ప్రస్తావించడానికి ముందు.. ఈ వివాదాస్పద వార్త బయటకు రావడం గమనార్హం. ఇదిలా ఉండగా ఈ పుస్తకం సెప్టెంబరు ఒకటిన విడుదల కానున్నట్లు సమాచారం.

## అయోధ్యలో మసీదు లోగో విడుదల

**దిల్లీ:** దశాబ్దాల కాలం పాటు దేశ రాజకీయాలకు కేంద్రంగా నిలిచిన అయోధ్యలో రామ మందిర నిర్మాణానికి ఇటీవల శంకుస్థాపన జరిగిన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు జోక్యంతో ఈ వివాదం సద్దుమణగడంతో రామ మందిరం నిర్మాణంతో పాటు ఐదెకరాల స్థలంలో మసీదు నిర్మాణానికీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటికే మసీదు నిర్మాణ ఏర్పాట్లు ప్రారంభించిన ఇండో-ఇస్లామిక్ కల్చరల్ ఫౌండేషన్ (ఐఐసీఎఫ్) తాజాగా మసీదు లోగోను విడుదల చేసింది.యూపీలోని అయోధ్యకు దాదాపు 20కి.మీల దూరంలోని ధన్నీపూర్ గ్రామంలో ఐదెకరాల స్థలంలో మసీదుతో పాటు కమ్యూనిటీ కిచెన్, ఆస్పత్రి, రీసెర్చి సెంటర్ ఇతర వసతులు ఏర్పాటు చేయనున్నారు. బహుభుజి ఆకృతిలో ఉన్న ఈ లోగో హుమయూన్ సమాధిలో ఉపయోగించిన క్లిష్టమైన డిజైన్‌ను కలిగి ఉంది. ఇండో-ఇస్లామిక్ సంస్కృతిని ప్రతిబింబించేలా దీన్ని రూపొందించారు. అలాగే, ప్రపంచంలోని బహుళ సంస్కృతుల వారసత్వానికి ప్రతీకగా ఉంటుందని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.

# ఒక్కరోజే 75వేల పాజిటివ్ కేసులు!



**దిల్లీ:** భారత్‌లో కరోనా వైరస్ మహమ్మారి విలయతాండవం కొనసాగుతూనే ఉంది. నిత్యం 60వేలకు పైగా కేసులు బయపడుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సంఖ్య ఒక్కసారిగా పెరిగింది. గడిచిన 24గంటల్లో రికార్డు స్థాయిలో 75,760 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ఒకేరోజు ఈ స్థాయిలో కేసులు నమోదుకావడం ఇదే తొలిసారి. దీంతో దేశంలో కరోనా కేసుల సంఖ్య 33లక్షలకు చేరినట్లు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది. అంతేకాకుండా నిన్న ఒక్కరోజే మరో 1023మంది కరోనా రోగులు ప్రాణాలు కోల్పోయారు. దేశంలో వెయ్యికిపైగా కరోనా మరణాలు నమోదుకావడం ఇది నాలుగోసారి. ఆగస్టు 19వ తేదీన అత్యధికంగా 1092 మంది మరణించారు. గురువారం నాటికి దేశంలో కరోనా మరణాల సంఖ్య 60,472కు చేరినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ తెలిపింది. దేశంలో నమోదైన మొత్తం కేసుల్లో 25లక్షల మంది ఇప్పటికే కోలుకోగా, మరో 7లక్షల క్రియాశీల కేసులు ఉన్నాయి. నిన్న మరో 56వేల మంది బాధితులు వైరస్ నుంచి కోలుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా బాధితుల రికవరీ రేటు 76శాతంగా ఉంది. దాదాపు 23శాతం యాక్టివ్ కేసులుండగా, మరణాల రేటు 1.8శాతంగా ఉంది.దేశవ్యాప్తంగా కొవిడ్ నిర్ధారణ పరీక్షలు భారీగా చేపట్టడంతో పాజిటివ్ కేసుల సంఖ్య పెరుగుతోందని కేంద్ర ఆరోగ్యశాఖ అభిప్రాయపడింది. బుధవారంనాడు దేశవ్యాప్తంగా 9లక్షల 24వేల శాంపిళ్లకు కొవిడ్ టెస్టులు నిర్వహించినట్లు భారత వైద్య పరిశోధనా మండలి(ఐసీఎంఆర్) వెల్లడించింది. ఇప్పటివరకు దేశంలో 3కోట్ల 85లక్షల పరీక్షలు పూర్తిచేసినట్లు వివరించింది. ఆగస్టు 21వ తేదీన ఒక్కరోజే రికార్డుస్థాయిలో 10లక్షల 23వేల పరీక్షలు నిర్వహించారు. ప్రస్తుతం కరోనా కేసుల పాజిటివిటీ రేటు 8.7శాతంగా ఉన్నట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది.

# రిజర్వేషన్ల కేసు విస్తృత ధర్మాసనానికి బదిలీ



**దిల్లీ:** పంజాబ్‌కు చెందిన కేసులో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లకు సంబంధించిన అంశంపై సుప్రీంకోర్టులోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం గురువారం తీర్పు వెలువరించింది. షెడ్యూల్ కులాల్లో ఉప కులాలు ఉండొచ్చని జస్టిస్ అరుణ్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం తీర్పు చెప్పింది. అయితే, గతంలో ఇదే రిజర్వేషన్లకు సంబంధించి 2005లో ఈవీ చిన్నయ్య వర్సెస్ ఏపీ ప్రభుత్వం మధ్య జరిగిన కేసులో నాటి రాజ్యాంగ ధర్మాసనం షెడ్యూల్ కులాల్లో మళ్లీ ఉప కులాలు అవసరం లేదని తీర్పు వెలువరించింది. గతంలో రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పుతో నేటి రాజ్యాంగ ధర్మాసనం విభేదించింది. రెండు ధర్మాసనాల తీర్పు విభేదంతో ఈ కేసు విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలని సుప్రీంకోర్టు నిర్ణయించింది. ఐదుగురి కంటే ఎక్కువ మంది సభ్యులున్న ధర్మాసనం రిజర్వేషన్ల కేసును సమీక్షించనుంది.

# కరోనా సోకదని మోదీ హామీ ఇవ్వగలరా?

### నీట్, జేఈఈ వాయిదాపై దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఆందోళనలు



**దిల్లీ:** దేశవ్యాప్తంగా నీట్, జేఈఈ పరీక్షలను వాయిదా వేయాలన్న డిమాండ్లు తీవ్రతరమవుతున్నాయి. విపక్షాలు ఈ అంశంపై సుప్రీంకోర్టుకు వెళ్లాలని భావిస్తున్నాయి. కానీ, కేంద్రం మాత్రం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పరీక్షలు నిర్వహించడానికే మొగ్గు చూపుతోంది. దాంతో కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో ఆందోళనలు నిర్వహించడానికి సమాయత్తమవుతోంది. శుక్రవారం అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. అదే రోజున ‘స్పీక్ అప్ ఫర్ స్టూడెంట్ సేఫ్టీ’ అనే హ్యాష్‌ట్యాగ్‌తో ఆన్‌లైన్ ప్రచారానికి శ్రీకారం చుట్టనుంది. ట్విటర్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాం వంటి అన్ని సామాజిక మాధ్యమ వేదికల్లో విద్యార్థుల తరపున తన గళాన్ని వినిపించనుంది. ఈ పరీక్షల నిర్వహణపై కాంగ్రెస్ అధికార ప్రతినిధి రణ్‌దీప్ సూర్జేవాలా మాట్లాడుతూ.. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు, సిబ్బందికి వైరస్ సోకదని ప్రధాని మోదీ హామీ ఇవ్వగలరా? అని ప్రశ్నించారు. ‘జేఈఈ, నీట్ నిర్వహించడంతోనే సుమారు 25లక్షల మంది విద్యార్థుల జీవితాలు ప్రమాదంలో పడనున్నాయి. దేశవ్యాప్తంగా విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తోన్నా..మోదీ ప్రభుత్వం వారి ఆవేదనను పట్టించుకోకుండా, ఆమోద యోగ్యమైన పరిష్కారాన్ని చూపడానికి ఎందుకు నిరాకరిస్తోంది’ అంటూ ట్విటర్‌లో విమర్శలు చేశారు. దిల్లీ ప్రభుత్వం కూడా ఇదే అంశంపై కేంద్రానికి లేఖ రాసింది. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా, వైరస్ సోకిన దాఖలాలు కోకొల్లలంటూ దానిలో గుర్తు చేసింది. అలాగే పంజాబ్ ముఖ్యమంత్రి అమరీందర్ సింగ్ మాట్లాడుతూ..నీట్, జేఈఈ వంటి పరీక్షలను ఆన్‌లైన్ ద్వారా నిర్వహించాలని కేంద్రాన్ని కోరారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ తరహాలో పరీక్షలు జరుగుతున్నప్పుడు, ఇక్కడ మాత్రం ఎందుకు సాధ్యం కాదన్నారు. మరోవైపు, గోవా, బిహార్ ప్రభుత్వాలు మాత్రం ప్రవేశ పరీక్షల నిర్వహణకే మొగ్గు చూపుతున్నాయి. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా 19వేల మంది విద్యార్థులు సెకండరీ, హైయ్యర్ సెకండరీ పరీక్షలకు హాజరయ్యారని, వారిలో ఒక్కరు కూడా కరోనా బారిన పడలేదని గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ వెల్లడించారు. ఎటువంటి భయాందోళనలు లేకుండా పరీక్షలకు హాజరు కావాలని బిహార్ ప్రభుత్వం విద్యార్థులను కోరింది. కాగా, రెండు పరీక్షలకు సంబంధించి 99 శాతం మంది విద్యార్థులు మొదట ఎంచుకున్న పరీక్షా కేంద్రాన్నే వారికి కేటాయించామని కేంద్ర విద్యాశాఖ వెల్లడించింది. విద్యార్థుల ఏడాది సమయాన్ని వృథా చేయలేమని, పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకున్నామని కేంద్రం స్పష్టం చేసింది. అలాగే ఈ అంశాన్ని రాజకీయం చేయవద్దని విపక్షాలను కోరింది.

# అయ్యో.. కళ్ల ముందే కూలిపోయింది



**భువనేశ్వర్ :** ఇల్లు కట్టాలంటే పెద్ద ఖర్చుతో కూడుకున్న పని. ఈరోజుల్లో ఇళ్లు కట్టాలంటే మాత్రం స్థోమతకు మించిన పనిలా తయారైంది. మరీ అలాంటిది.. కష్టపడి కట్టుకున్న ఇళ్లు కళ్ల ముందే కూలిపోతే ఆ ఇంటి యజమాని బాధ వర్ణణాతీతం అని చెప్పొచ్చు. ఒడిశాలో గత కొన్ని రోజులగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. వరదల దాటికి వాగులు, వంగులు పొంగిపొర్లుతున్నాయి. తాజాగా భారీ వర్షాల వల్ల ఒడిశాలోని మయూర్భంజ్ జిల్లా మధుబన్‌లో రెండు అంతస్తుల భవనం ఇంటి యజమాని ముందే కుప్పకూలింది. అయితే ఇక్కడ ఆనందించాల్సిన విషయం ఏంటంటే ఈ ప్రమాదంలో ఎవరు గాయపడలేదు. భవనం కూలే సమయంలో ఇంటి సభ్యులందరూ బయటకు వచ్చేశారు కాబట్టి సరిపోయింది లేదంటే ఎవరు బయట పడేవారు కాదు. భవనం కదులుతుందని తెలియగానే హుటాహుటిన అందులో నివసిస్తున్న వాళ్లంతా బయటకు వచ్చేశారు. పాపం.. విలువైన వస్తువులను బయటకు తెచ్చుకునేంత సమయం కూడా ప్రకృతి వారికి ఇవ్వలేకపోయింది. ఆశ్చర్యం ఏంటంటే.. భవనం కూలిన పక్కనే ఉన్న మరో రెండస్తుల భవనం నుంచి చిన్న పెచ్చుకూడా ఊడి కిందపడలేదు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రకృతి ఆ ఇంటి మీద పగబట్టిందేమో అని కామెంట్లు పెడుతున్నారు.

# సరిహద్దు ఉద్రిక్తతలపై స్పందించిన జై శంకర్



**న్యూఢిల్లీ:** తూర్పు లద్దాఖ్ సరిహద్దు ప్రాంతంలో భారత్-చైనా మధ్య నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితులపై విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ స్పందించారు. గత 45 ఏళ్లలో ఇంత తీవ్రమైన పరిస్థితిని ఇంతవరకు ఎప్పుడు చూడలేదని తెలిపారు. 1962 ఇండో-చైనా యుద్ధాన్ని ప్రస్తావిస్తూ జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఓ ఆంగ్ల వెబ్‌సైట్‌కిచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. ‘1962 యుద్ధం తర్వాత ఎల్‌ఏసీ వెంబడి ఇంతటి ఉద్రిక్తతను గతంలో ఎన్నడూ చూడలేదు. 45 సంవత్సాల తర్వాత ఈ ఏడాది సరిహద్దులో సైనిక ప్రాణనష్టం జరిగింది. ఎల్‌ఏసీ వెంట ఇంత భారీ ఎత్తున దళాలు మోహరించడం 45 ఏళ్ల తర్వాత ఇదే ప్రథమం’ అన్నారు. సరిహద్దు ప్రాంతాల్లో? శాంతితో పాటు పొరుగు దేశాలతో మంచి సంబంధాలే భారత్‌కు ముఖ్యమని ఇప్పటికే చైనాకు స్పష్టంగా తెలిజశామన్నారు. గతంలో ఇరుదేశాల మధ్య తలెత్తిన సరిహద్దు సమస్యలను దౌత్యంపరంగానే పరిష్కరించుకున్నామన్నారు. ఇప్పుడు కూడా భారత్ శాంతియుతంగానే వ్యవహరిస్తుందని.. సరిహద్దులో యథాతథ స్థితి పునరుద్ధరణ కోసం కృషి చేస్తోందన్నారు జైశంకర్. అయితే ఇది ఏకపక్షంగా సాధ్యం కాదని.. చైనా కూడా సహకరించాలన్నారు జైశంకర్. ఇరు దేశాల చర్చల ద్వారా ఒక పరిష్కారానికి రావాలని కోరారు. ఎల్‌ఏసీ వెంట అతిక్రమణలు, దళాల మోహరింపు పైన భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ అతిక్రమణలను నిరోధించేందుకు రక్షణ దళాలు నిరంతరం పర్యవేక్షిస్తూనే ఉన్నాయి. వీటిని నిరోధించడానికి ప్రభుత్వం శాంతియుత పరిష్కారం కోరుతోంది. ఈ ఏడాది ఏప్రిల్-మే నుంచి భారత్-చైనా మధ్య సరిహద్దు వివాదం?కొనసాగుతుంది. ఇక జూన్ 15న చైనా- భారత్ సరిహద్దుల్లో చెలరేగిన ఘర్షణలో 20 మంది భారత సైనికులను డ్రాగాన్ దేశం పొట్టనపెట్టుకుంది. దీనిని భారత్ తీవ్రంగా పరిగణించింది. సరిహద్దు వివాదాన్ని పరిష్కరించడానికి కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్, జాతీయ సలహాదారు అజిత్ దోవల్ నిరంతరం ప్రయత్నిస్తున్నారు.

# టిక్‌టాక్ సీఈవో కెవిన్ రాజీనామా



**బీజింగ్ :** ప్రముఖ వీడియో షేరింగ్ యాప్ టిక్‌టాక్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో) కెవిన్ మేయర్ తన పదవి నుంచి వైదొలిగాడు. ప్రస్తుత జనరల్ మేనేజర్ వెనెస్సా పప్పాస్ తాత్కాలిక సీఈవోగా కొనసాగనున్నట్లు కంపెనీ ఉద్యోగులకు రాసిన లేఖలో పేర్కొన్నట్లు ఫైనాన్షియల్ టైమ్స్ వార్తాపత్రిక గురువారం ప్రచురించింది. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది యూజర్ల ఆదరణను సొంతం చేసుకున్న టిక్‌టాక్‌కు ఇటీవలి కాలంలో అటు అమెరికాలోను ఇటు ఇండియాలోను భారీ ఎదురు దెబ్బ తగిలింది. కరోనా వైరస్ గురించి అవగాహన కల్పించడంలో వైఫల్యం, భారత-చైనా సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో చైనాకు చెందిన టిక్‌టాక్, వీచాట్‌తో సహా 59 చైనా యాప్‌లను కేంద్రం నిషేధించింది. ట్రంప్ సర్కార్ కూడా ఇదే బాటలో పయనిస్తోంది. అమెరికాలో టిక్‌టాక్ భవితవ్యాన్ని తేల్చేందుకు ట్రంప్ 90 రోజుల గడువు విధించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే పలు దేశాలు టిక్‌టాక్‌ను నిషేదించాయి. కరోనా వైరస్ వ్యాప్తిని ప్రపంచానికి అంటగట్టారంటూ చైనాపై పలు దేశాలు ఆగ్రహంగా ఉన్నాయి. ఇప్పటికే చైనాతో వ్యాపార ఒప్పందాలను తెగదెంపులు చేసుకున్నాయి. ఈ పరిస్థితుల్లో టిక్‌టాక్ సీఈవో కెవిన్ పదవికి రాజీనామా చేయడం చర్చనీయాంశమైంది.

# విజయ్ మాల్యాకు షాకిచ్చిన సుప్రీం కోర్టు



**న్యూఢిల్లీ:** ఉద్దేశపూర్వక ఎగవేతదారుడు, వ్యాపారవేత్త విజయ్ మాల్యా తన పిల్లలకు 40 మిలియన్ డాలర్లు బదిలీ చేసి.. కోర్టు ధిక్కారానికి పాల్పడ్డాడంటూ 2017లో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఉత్తర్వులను సమీక్షించాలని కోరుతూ విజయ్ మాల్యా దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు గురువారం తన ఉత్తర్వులను రిజర్వు చేసింది. విచారణ సందర్భంగా జస్టిస్ యూయూ లలిత్, అశోక్ భుషణ్‌లతో కూడిన ధర్మాసనం మల్యాకు వ్యతిరేకంగా డబ్బు కొల్లగొట్టడం, ఆస్తులను వెల్లడించడంలో విఫలమయ్యాడనే ఆరోపణలు ఉన్నట్లు అభిప్రాయపడింది. అంతేకాక మూడేళ్లుగా విజయ్ మాల్యా రివ్యూ పిటిషన్‌ను సంబంధిత కోర్టులో ఎందుకు లిస్టు చేయలేదో వివరించాల్సిందిగా రిజిస్ట్రీని ధర్మాసనం ఈ ఏడాది జూన్‌లోనే ఆదేశించింది. అంతేకాక ఈ రివ్యూ పిటిషన్‌కు సంబంధించిన ఫైల్‌ను ఏ ఏ అధికారులు డీల్ చేశారో అందరి వివరాలను అందించాలని ధర్మాసనం ఆదేశించింది. ప్రభుత్వ బ్యాంకులకు తొమ్మిది వేల కోట్ల రూపాయలకు పైగా రుణాలను ఎగవేసి లండన్‌లో ఉంటున్న విజయ్ మాల్యా తన పిల్లల పేరిట 40 మిలియన్ డాలర్లను బదలాయించారని, ఇది కోర్టు ఉత్తర్వుల ఉల్లంఘనే అని ఎస్‌బీఐ నేతృత్వంలోని కన్సార్షియం గతంలో సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీంతో పిల్లలకు 40 మిలియన్ డాలర్లను బదలాయింపు వ్యవహారంలో కోర్టు జారీ చేసిన ఉత్తర్వులను ఉల్లంఘించినందుకు గాను ఆయనపై కోర్టు ధిక్కార కేసు నమోదైంది. ఈ కేసులో విజయ మాల్యాను దోషిగా పేర్కొంటూ జులై 14, 2017 నాడు సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. దానికి వ్యతిరేకంగా విజయ్ మాల్యా రివ్యూ పిటిషన్ ను దాఖలు చేశారు. ప్రస్తుతం దీనిపై సుప్రీం కోర్టులో విచారణ జరుగుతుంది. దీనిలో భాగంగా గురువారం సుప్రీం కోర్టు పిటిషన్‌పై ఉత్తర్వులను రిజర్వ్‌లో ఉంచింది.

# గుడ్ న్యూస్ చెప్పిన జపాన్ శాస్త్రవేత్తలు



**టోక్యో:** కరోనా మహమ్మారి విజృంభణ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. వైరస్ బారి నుంచి జనాలను కాపాడటానికి పలు పరిశోధనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో జపాన్ శాస్త్రవేత్తలు ఓ ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. తక్కువ సాంద్రత కలిగిన ఓజోన్ గ్యాస్ కరోనా వైరస్ కణాలను తటస్తం చేయగలదని తెలిపారు. అందువల్ల ఆస్పత్రులు, పరీక్షా కేంద్రాలు వంటి ప్రదేశాల్లో దీన్ని డిస్‌ఇన్‌ఫెక్టెంట్‌గా ఉపయోగించాలని సూచిస్తున్నారు. ఫుజిటా హెల్త్ యూనివర్శిటీ శాస్త్రవేత్తలు ఒక సమావేశంలో మాట్లాడుతూ.. ఓజోన్ వాయువు 0.05 నుంచి 0.1 పీపీఎం, మానవులకు హానిచేయనిదిగా భావించే స్థాయి వైరస్‌ని చంపగలదని గుర్తించాము అన్నారు. ఈ ప్రయోగంలో వారు కరోనా వైరస్ నమూనా ఉన్న కలిగిన మూసివున్న గదిలో ఓజోన్ జనరేటర్‌ను ఉపయోగించారు. దాదాపు 10 గంటల పాటు తక్కువ సాంద్రత గల ఓజోన్ గ్యాస్‌ను ఉపయోగించడం వలన.. వైరస్ శక్తి 90 శాతం తగ్గినట్లు గుర్తించామన్నారు. ఈ సందర్భంగా చీఫ్ సైంటిస్ట్ తకాయుకి మురాటా మాట్లాడుతూ.. ‘కరోనా వైరస్ వ్యాప్తిని తగ్గించడం కోసం.. ప్రజలు ఉన్న వాతావరణంలో కూడా నిరంతర, తక్కువ సాంద్రత కలిగిన ఓజోన్ వాయువును పంపించడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. అధిక తేమతో కూడిన పరిస్థితుల్లో కూడా ఇది చాలా ప్రభావవంతంగా ఉంటుందని మేము గుర్తించాము’ అన్నారు. ఓజోన్, ఒక రకమైన ఆక్సిజన్ అణువు. ఇది అనేక వ్యాధికారకాలను క్రియారహితం చేస్తుంది. 1-6 పీపీఎం మధ్య అధిక సాంద్రత కల ఓజోన్ వాయువు కరోనా వైరస్‌కు వ్యతిరేకంగా ప్రభావవంతంగా పని చేస్తుంది. అయితే ఈ అధిక సాంద్రత మానవులకు విషపూరితమైనది అని గతంలో చేసిన ప్రయోగాలు నిరూపించాయి. జార్జియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఇటీవల జరిపిన ఒక అధ్యయనం ప్రకారం మనం నిత్యం వాడే గౌన్లు, గాగుల్స్, ఇతర వైద్య రక్షణ పరికరాలను డిస్‌ఇన్‌ఫెక్టెంట్ చేయడంలో ఓజోన్ ప్రభావవంతంగా ఉంటుందని తేలింది. సెంట్రల్ జపాన్‌లోని ఐచి ప్రిఫెక్చర్‌లోని ఫుజిటా మెడికల్ యూనివర్శిటీ హాస్పిటల్, వెయిటింగ్ రూంలు, రోగుల గదుల్లో వైరస్ సంక్రమణను తగ్గించడానికి ఓజోన్ జనరేటర్లను ఏర్పాటు చేసింది.




## విజయనగరం, శ్రీకాకుళం, కాకినాడ వార్తలు

## పాఠశాలలు ప్రారంభించాలనే నిర్ణయం సరైంది కాదు



**విజయనగరం, వార్తావళి, ఆగస్ట్ 27 :** కరోనా విజృంభిస్తున్న ప్రస్తుత తరుణంలో.. సెప్టెంబర్ 5 తేదీ నుంచి పాఠశాలలు ప్రారంభించాలనే నిర్ణయం సరైనది కాదని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మాడుగుల భానుప్రకాష్ అన్నారు. విద్యా శాఖ మంత్రికే కరోనా నుంచి రక్షణ లేదని, ఈ సమయంలో పాఠశాలలు తెరిచి.. పిల్లల ప్రాణాలతో చెలగాటమాడినట్టేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు సైతం ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. చరవాణి, కంప్యూటర్లు, లాప్‌టాప్‌లు లేక చాలామంది ఆన్?లైన్ తరగతులకు హాజరయ్యే పరిస్థితి లేనందున... తెల్ల రేషన్ కార్డు ఉన్న విద్యార్థుల కుటుంబాలకు ఆర్థిక సాయం చేయాలని కోరారు. పాఠశాలలు తెరిచే నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే విద్యార్థుల ఆరోగ్యానికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందనిపూర్తి స్థాయి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

## సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ధర్నా



**నర్సీపట్నం రూరల్, వార్తావళి, ఆగస్ట్ 27 :** సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించాలని నర్సీపట్నం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా పార్టీ కమిటీ సభ్యులు డి. సత్తిబాబు మాట్లాడుతూ కరోనా సమయంలో పేదలకు రూ.7500 నగదు, ఒక్కొక్కరికి 10 కేజీల బియ్యం పంపిణీ చేయాలన్నారు. కరోనా వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. అన్ని రకాల కార్మికులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నానాజీ, పాల్గొన్నారు.

## విపత్కర పరిస్థితుల్లో జనసేన సాయం మరువలేనిది



**విజయనగరం, వార్తావళి, ఆగస్ట్ 27 :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వారోత్సవాల్లో భాగంగా మొదటిరోజైన గురువారం, పార్టీ నిర్ణయం ప్రకారంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఉన్న కోవిడ్ హాస్పిటల్స్‌కు ఆక్సిజన్ సీలండర్ల కిట్లను కొంతమంది ఎన్.ఆర్.ఐ లసహకారంతో అందించడం జరిగింది. అందులో భాగంగా విజయనగరంకు గల్ఫ్ జనసేన బృందం ఈ ఆక్సిజన్ సీలండర్లు,ఆక్సీ మీటర్, ఆక్సిజన్ మాస్క్‌ల కిట్లును అందించారు. మహారాజ ప్రభుత్వ కోవిడ్ హాస్పిటల్ సూపరెండేంట్ అల్లూరి సీతారామరాజు కు ముఖ్య అతిధిలుగా విచ్చేసిన ప్రముఖ సంఘసేవకులు, రాష్ట్ర లోక్ సత్తా పార్టీ అధ్యక్షులు భీశెట్టి బాబ్జి, జిల్లా బీజేపీ అధ్యక్షురాలు శ్రీమతి రెడ్డి పావని, జనసేన నాయకులు అదాడ మోహనరావు,ఎలియన్స్ క్లబ్స్ రీజనల్ చైర్మన్ సముద్రాల గురుప్రసాద్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సూపరెండేంట్ సీతారామరాజు మాట్లాడుతూ ఈ విపత్కర పరిస్థితుల్లో జనసేన పార్టీ చేసేసహయం మరువలేనిదని, వెలకట్టలేనిదని అన్నారు. ముఖ్యంగా గల్ఫ్ జనసేన బృందానికి మరియు గల్ఫ్ జనసేన నాయకులు చందక రామదాస్‌కు ధన్యవాదాలు తెలిపారు. జనసేనపార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణారావు(బాలు) కోఆర్డినేటర్‌గా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బగ్గాం రాజేష్, హరినాథ్, గండికోట శాంతి, జనసేన పార్టీ నాయకులు పిడుగు సతీష్, దాసరి యోగేష్, ఏంటి రాజేష్, లోపింటి కళ్యాణ్, పళ్లెం కుమారస్వామి, ముదిలి శ్రీనివాసరావు, రాజేంద్ర, నారంసెట్టి వెంకటరమణ, చిన్న, సలీం, తదితరులు పాల్గొన్నారు.

## కరోనాకు చికిత్స పొందే వారికి ప్లాస్మాను దానం చేయండి
### విజయనగరం జిల్లా ఎస్పీ బి.రాజకుమారి




**సాలూరు, వార్తావళి, ఆగస్ట్ 27 :** విజయనగరం జిల్లా పోలీసుశాఖలో పని చేస్తున్న స్పెషల్ పార్టీ, ఆర్మ్‌డ్ రిజర్వు మరియు హెూంగార్డు విభాగాలకు చెందిన 30మంది పోలీసులు కరోనాకు చికిత్స పొంది, కరోనాను జయించి, సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజలకు సేవ చేసేందుకుగాను విధులకు పునరంకితం అవుతున్న పోలీసు అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ శ్రీమతి బి. రాజకుమారి, ఐపిఎస్ మరియు స్వచ్ఛంద సంస్థలు, జిల్లా పోలీసు యంత్రాంగం గురువారం జిల్లా పోలీసు కార్యాలయం వద్ద స్వాగతం పలికి, వారిని సాదరంగా విధులకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీమతి బి. రాజకుమారి మాట్లాడుతూ లాక్‌డౌన్ సమయంలో 24 గంటలు విధులను సమర్ధవంతంగా నిర్వహిం చిన కారణంగా రాష్ట్రంలో చాలా కాలం జిల్లాను గ్రీన్‌జోన్‌లో నిలపగలిగామన్నారు. వివిధ రాష్ట్రాల నుండి వలస కార్మికులు మన జిల్లాకు రావడం, జిల్లా గుండా వెళ్ళడంతో వైరస్ వ్యాప్తి ప్రారంభమైందన్నారు. క్రమేపీ పోలీసులుకూడా కోవిడ్ 19 బారిన పడ్డారన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 400మంది పోలీసులు కరోనా బారిన పడ్డారన్నారు. కరోనా సోకుతుందని తెలిసినప్పటికి పోలీసులు విధుల్లో ఎటువంటి అలసత్వాన్ని ప్రదర్శించకుండా పని చేసారన్నారు. మీరు నిర్వహించే విధుల వలన మీతోపాటు మీ కుటుంబ సభ్యుల ప్రాణాలకు ముప్పు ఉంటుందని తెలిసినప్పటికి ప్రజలకు సేవ చేయాలనే ఆకాంక్షతో త్వరితగతిన కోలుకున్నారన్నారు. కరోనా నుండి కోలుకున్న వారు తమ తోటి ఉద్యోగులకు, ప్రజలకు జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించి, వారి ప్రాణాలకు ఎటువంటి ముప్పు రాకుండా చర్యలు చేపట్టే విధంగా సలహాలను ఇవ్వాలన్నారు.

## హమాలీల కులి కొత్త అగ్రిమెంట్ చేయాలి
### జిల్లా ఉపాధ్యక్షులు టీ. జీవన్



**విజయనగరం, వార్తావళి, ఆగస్ట్ 27 :** సివిల్ సప్లైయ్ హమాలీల సమస్యలు పరిష్కరించాలని కొత్త ఎగ్రిమెంట్ ను వెంటనే అమలు చేయాలని సివిల్ సప్లై హమాలీల యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు టీ. జీవన్ డిమాండ్ చేసారు, సమస్యను పరిష్కరించాలని 26 27 తేదీలలోఈ రెండు పని బంద్ చేసే సమ్మె సివిల్ సప్లైఆఫీస్ ముందు నిరసన చేపట్టడం జరిగింది, ఈ సందర్భముగా టీ. జీవన్ మీడియా మాట్లాడుతూ జిల్లా లోనూ మరియు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సివిల్ సప్లైయ్ హమాలీలకు జనవరి 2020 నుండి నూతన అగ్రిమెంటు రాష్ట్రప్రభుత్వం చేయవలసి ఉంది, ఈఏడు నెలలు పూర్తి అయినప్పటికీ సానుభూతితో కూలి రేట్లు పెంచకుండా కాలయాపన చేయడం విచారించదగ్గ విషయమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సివిల్ సప్లైయ్ హమాలీస్ సమస్య పరిష్కారం కోసం రెండు రోజులపాటు సమ్మెలోకి వెళ్తారని వారము క్రితము రాష్ట్ర వ్యాపితముగా సమ్మె నోటీసులు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు, ఇంటింటికి రేషన్ పథకంలో హమాలీలకు పనిభద్రత కల్పించాలన్నారు. కార్యక్రమములోగిరిజన సమైక్య రాష్ట్ర నాయుకులు తుమ్మి అప్పలరాజు, మేస్త్రి వి.తాతనాయుడు, ఎమ్. బాబాజీ, జి. రాము సివిల్ సప్లై హమాలీలు పాల్గొన్నారు. పోరాటానికి ఎఐటియుసి నాయకులు కృష్ణంరాజు మద్దతు పలికారు.

## ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టాల పంపిణీ పనులు వేగవంతం చేయండి



**పార్వతీపురం, వార్తావళి, ఆగస్ట్ 27 :** ఆర్. ఓ.ఎఫ్.అర్ పట్టాల పంపిణీ నిమిత్తం ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహించి జాబితాలు త్వరిత గతిన సిద్ధం చేయండి అని ట్రైబుల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ కాంతిలాల్ దండేలా పేర్కొన్నారు. గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలననుసరించి. గిరిజన రైతులకు ఆర్.ఓ.ఎఫ్ ఆర్ పట్టాలు అందించేందుకు సంభందిత పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు, ఇంటింటి సర్వే ఆగస్ట్,31 నాటికి పూర్తిచేసి, సెప్టెంబర్,4 వ తేదినాటికి హద్దు రాళ్ళు పనులు పూర్తి కావాలి. అసలు భూమి లేని గిరిజన రైతులను గుర్తించి వారికి ముందు ఆర్. ఓ.ఎఫ్.ఆర్ పట్టాలు అందించేలా చర్యలు. చేపట్టాలన్నారు. అలాగే 2 ఎకరాలలోపు, 2 ఎకారాలు దాటి భూమి కలిగి వున్న గిరిజన రైతులను గుర్తించి జాబితా సిద్ధం చేయాలన్నారు. అక్టోబర్,2వ తేదీకి పంపిణీ చేయనున్న భూములకు సంబంధించి రైతులకు కేటాయించిన భూములకు హద్దు రాళ్ళు వేసి ఫోటోలో తీసి పంపించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఐ.టి.డి.ఏ, ప్రాజెక్టు అధికారి అర్ కూర్మనాథ్, ఏ.పి. ఓ సురేష్ కుమార్, అర్. ఓ.ఎఫ్.అర్ తహశీల్దార్ దేవదానం, సంభందిత ఆధికారులు సిబ్బంది పార్వతీపురం తహసీల్దార్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు.

## ఆదర్శ మూర్తి కుప్పంనాయుడు
### సీపీఎం నగరకార్యదర్శి రెడ్డి శంకరరావు




**విజయనగరం, వార్తావళి, ఆగస్ట్ 27 :** సీపీఎం పార్టీ జిల్లా నాయకుడిగా, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకునిగా పేద ప్రజలు. కూలీలు హక్కుల కోసం ఉద్యమించిన నాయుకుడు రేవెళ్ళ కుప్పాము నాయుడు గారు. నక్సలిజం పై రీసర్చ్ చేసి పట్టా పొందిన కూడా డాక్టర్ అని పిలిపించికోవడం ఈరోజు ఇష్టపడని నిరాడంబరుడు ఆదర్శమూర్తి కుప్పము నాయుడు అని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సబ్యులు రెడ్డి శంకరరావు అన్నారు. ఈరోజు కుప్ప ము నాయుడు గారి 8 వ వర్ధంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ పై విధంగా అన్నారు. నిత్యం ప్రజలలోనే వుంటూ ప్రజాసమస్యలు పై పోరాడుతుండేవారని . వివాహం చేసుకో కుండా తనజీవితాన్ని ప్రజలకే అంకతం చేసారని అన్నారు. కమ్యునిస్ట్ మాస్టారుగా గజపతినగరం ప్రజలు పిలుచుకొనేవారు. కుప్పామ్ నాయుడుపేరుతో ఓ గ్రామం నిర్మించుకున్నారు. అంటే ప్రజలు ఆయన్ని ఎంత అభిమానించే వారో అర్ధమౌతుంది. నేటి తరం యువకులు కు కప్పాము నాయుడు జీవితం స్ఫూర్తి దాయకమని శంకరరావు అన్నారు. సీపీఎం జిల్లా కమిటీ సబ్యులు. పి. రమణమ్మ గారి అధ్యక్షతన జిగిన సభకు ముందుగా రెడ్డి శంకరరావు కుప్పము నాయుడు గారి ఫోటో కు పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సబ్యులు ఏ. జగన్ మోహన్. కే. సురేష్ . రామోహన్. వెంకటేశ్ పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలి
### సిఐటియు మండల నేత డిమాండ్



**కొయ్యూరు, వార్తావళి, ఆగస్ట్ 27 :** కేంద్ర,రాష్ట్ర, ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలని సిఐటియు మండల నేత వై అప్పల నాయుడు డిమాండ్ చేస్తూ మండలంలోని డౌనూరు సచివాలయ కార్యాలయం ఎదుట సిపిఎం,సిఐటియు, ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ కరౌనా సమయంలో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ప్రజలను పూర్తిగా పట్టించుకోకుండా ప్రభుత్వాలు వదిలేసాయని దీనికి నిదర్శనం క్వారంటైన్ కేంద్రంలో ఉన్న వారికి నాణ్యమైన భోజనం సౌకర్యాలు కల్పన దూరం చేశారని,ఈ విషయంలో బయట ప్రజాప్రతినిధులు ప్రగల్భాలు పలికి డబ్బా కొట్టుకుంటున్నారని విమర్శించారు. అలాగే కారొనా కారణంగా ప్రజలకు పనులు లేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ప్రతి కుటుంబానికి పది కేజీల బియ్యం,రూ.7500 చొప్పున అందించాలని అలాగే ఉపాధి పనులు 200 రోజులకు పెంచాలని, ఆయన డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సీపీఎం,గిరిజన సంఘం,అంగన్వాడి వర్కర్స్ యూనియన్, నేతలు జయశంకర్ అప్పారావు సీతారాం చిట్టిబాబు చంద్రావు పాల్గొని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

## కోవిడ్-19పై కరపత్రాలు పంపిణీ

**నర్సీపట్నం టౌన్, వార్తావళి, ఆగస్ట్ 27 :** చింతపల్లి మండలం వాడగెడ్డ, జల్లూరుమెట్ట, చీకటిమామిడి గ్రామాల్లో ప్రగతి సిరిసంస్థ ఆధ్వర్యంలో గురువారం కోవిడ్19పై అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. అదే విధంగా నర్సీపట్నం, కోటవురట్ల, గొలుగొండ, కొయ్యూరు, చింతపల్లి మండలాల్లోని పెట్రోల్ బంక్‌లు, మెడికల్ షాపులు, ఆర్టీసి కాంప్లెక్స్, డాక్టర్స్ క్లినిక్స్‌ల వద్ద కరపత్రాలు పంపిణీ చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంస్థ కార్యదర్శి గెడ్డం విజయలక్ష్మి, శ్రీను మాట్లాడుతూ దగ్గు, జ్వరం వస్తే వెంటనే ఆసుపత్రుల్లో చూపించుకోవాలన్నారు. మాస్క్‌లు, శానిటైజర్లు తప్పనిసరిగా వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గారావు, వికాసవాణి, ఆడారి సూరిబాబు, ఆర్‌వైడిఓ మాకవరపాలెం వారు పాల్గొన్నారు.



## కోవిడ్ తెచ్చిన విపత్కర పరిస్థితి
### కోట్లాదిమంది ఉపాధి కోల్పోయారు

**దేవరాపల్లి, వార్తావళి, ఆగస్ట్ 27 :** వ్యవసాయరంగలో సాగు పద్ధతిలో మార్పులు వచ్చాయి. యంత్రాలు వాడకం బాగా పెరిగింది. కలుపు పట్టకుండా మందులు చల్లడం, కోతలు, నూర్పిడి పనులుకు యంత్రాలు వాడకం బాగ పెరిగింది. దీనివలన వ్యసాయ పనుల్లో మగవాళ్ళు చేసే పనిదినాలు తగ్గి పోతున్నాయి. గత ఐదు సంవత్సరాలు క్రితం సంవత్సరానికి వ్యవసాపనుల్లో కూలీలుకు సంవత్సారానికి 100 రోజులు ఆయన పనిదొరికేది ఇప్పుడు 30,40 రోజులు మించి పనులు దొరకడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో చేతి వృత్తిదార్లు వృత్తి రోజు రోజుకు క్షీణిస్తుండంతో వ్యవసాయ కార్మికార్మిలగా మారుతున్నారు. సన్న చిన్నకారు రైతులు, కౌలురైతు పరిస్థితి మరి దారునంగా ఉంది. దీంతో వ్యవసాయ కార్మకులు సంఖ్య మరింతగా పెరిగింది. చేయాడానకి పనిలేక వలసబాట పట్టారు. దేశంలో ప్రజా సంఘాలు వామపక్షాలు కృషి మేరకు 2005లో మహత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి చట్టం యుపిఎ1 ప్రభుత్వం తీసుకు వచ్చింది. దేశంలో ఈ చట్టంలో 15 కోట్ల కుటుంబాలకు జాబ్ కార్డులు ఇవ్వగా 28 కోట్లు మంది సభ్యులు ఉన్నారు. ప్రతి సంవత్సరం 12, 5 కోట్లు మంది పనులు చేస్తున్నారు. గ్రామీణ పేదలకు కోంతమేరకు అయినా ఆకలి తీరుస్తున్న ఈ చట్టాన్ని నీర్వీయం చేసి రద్దుచేయాడానికి కేంద్ధలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం తీవ్ర ప్రయత్నలాలు చేస్తుంది. దిన్ని కూలిలు ఎప్పటికప్పుడు ప్రతిఘటించి చట్టాన్ని కాపాడుకుంటు వస్తూన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఐదు లక్షల తోంబై ఆరువేలు గ్రూపులకు దాదాపుగా 67 లక్షల జాబ్ కార్డులు ఇచ్చారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో రూ 5,316 కోట్లు ఉపాధి పనులుకు ఖర్చు చేయాగా 4,537 కోట్లు వేతనాలుకు చేల్లించారు. ప్రతి సంవత్సరం గ్రామ సభలు జరిపి పనులు నిర్ణయించాలన్నది చట్టంలో ఉంది అది ఎక్కడ అమలు కావడం లేదు. గత ప్రభుత్వ నీరు చెట్టు పథకం పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు యంత్రాలు ద్వారా పనులు చేసి కూలీలు పోట్టలు కోట్టింది. ప్రస్తుత అధికార పార్టీ ఉపాధి నిధులు దారి మళ్ళీంచి మేటిరియల్ చార్జీలు పెంచుకోని సచివాలయాలుకు, కపౌండువాళ్ళుకు, డ్రైనేజీలుకు, హల్త్ సబ్ సెంటర్లుకు, రైతుభరోషా కేంధ్రాలకు, స్కూల్ బిల్డింగ్ లు కు నిధులు వాడుకుంటుంది. ఈ సంవత్సరం విశాఖపట్నం జిల్లాలో కరోనా విపత్కర పరిస్థితుల్లో కూలీలు వలసలు వెళ్ళలెక మూతికి గుడ్డ కట్టుకోని సామాజిక దూరం పాటిస్తూ రోజుకీ ఐదున్నర లక్షలు మంది పనిచేసారు. కరోనా వలన ముందుగా పనులు ప్రభుత్వ కల్పించకపోయిన ఎంతో కోంతపని దోరికింది. సంక్షేమ పథకాలు స్కీములు పేరుచేప్పి పప్పు బెల్లలాగ డబ్బులు పంపిణీ చేసిన పాలక వర్గాలు దేశానికి అన్నం పెట్టె రైతు కూలీలుకు ఒక్కరూపాయి కూడా ఇవ్వలేదు. ఉపాధి హమి కూలీలు కు కూలి పెంచలెదు. ప్రతి ఉపాధి హామీ కూలికి 750 ఆర్థిక సాయం 200 పనులు కల్పించాలని 600 కూలి ఇవ్వాలని కేరళ తరహా ప్రభుత్వం లాగ పదహారు రకాలు నిత్యావసర వస్తువులు ఇవ్వాలని కూలీలు డిమాండ్ ను ఈ ప్రభుత్వం పెడచేవిని పెట్టింది. పర్యవసానం తీవ్రంగా ఉంటుందని ప్రభుత్వం భావించాలి. ఇప్పటి వరకు కూలీలు గ్రామాల నుండి పట్నలాకు వలసలు పోయేవారు ఇప్పుడు పట్నాలు నుండి పల్లేలుకు వస్తున్నారు. పాలకవర్గాలు పుణ్యామా అని విద్యా ,వైద్యం ఉపాధి అవకాశాలు పెట్టుబడిదారులు చేతుల్లోకి పోయింది. లాక్ డౌన్ సమయంలో నష్టాల్లో ఉన్న కార్పొరేట్ ఆసుపత్రులు కరోనా కేసులుతో లాభాలు బాటలో మూడు పువ్వులు ఆరుకాయలు అన్నట్లుగా ఉంది. ప్రభుత్వ ఆసుపత్రులో వైద్యం అందక ప్రజలు కార్పోరేట్ ఆసుపత్రులు బాట పడుతున్నారు. లక్షలాది రూపాయలు ఖర్చుచేస్తున్నారు. కరోనా మహమ్మారి ప్రజలను పట్టిపీస్తుంది. విశాఖపట్నం లాంటి జిల్లాల్లో రోజుకీ వెయ్యి కేసులు వస్తున్నాయి. వీరికి ప్రభుత్వ ఆసుపత్రుల్లో బెడ్సు ఎక్కడ ఎర్పాటు చేస్తున్నారన్నది ప్రశ్న.

## పాడేరు ఎమ్మెల్యే, ఐటిడిఏ పిఓల మధ్య కోల్డ్ వార్

**పాడేరు, వార్తావళి, ఆగస్ట్ 27 :** పాడేరు శాసనసభ్యురాలు కొట్ట గుల్లి భాగ్యలక్ష్మి, స్థానిక ఐ.టి.డి.ఎ పీవో డా"వెంకటేశ్వర్లు సలిజామల మధ్య కోల్డ్ వార్ నడుస్తోంది. వివరాల్లో కివెళ్తే ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసీ దినో త్సవం రోజున స్థానిక తలార్సింగి గిరిజనసంక్షేమ ఆశ్రమ పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఆదివాసీ కార్యక్రమానికి పాడేరు, అరకు ఎమ్మెల్యే లు భాగ్యలక్ష్మి ,శెట్టి పాల్గుణలు హాజరైన అరగంట తర్వాత జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ ,పాడేరు ఐటిడిఎ పిఓ వెంకటేశ్వర్ సలిజామాల హాజరు కావడం జరిగింది. దీంతో ఎమ్మెల్యేల అనుచరులకు అధికారు లకు చిన్న వివాదం జరిగింది. ఇదిలా ఉండగా ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం నాడు పాడేరు ఐటి డిఎ వద్ద స్వాతంత్ర వేడుకలకు పాడేరు శాసనసభ్య రాలు హాజరు కాకుండానే పి ఓ జాతీయ జెండాను ఎగురవేశారు, జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం పాడేరు ఎమ్మెల్యే హాజరై ఒక్క క్షణం కూడా నిలువకుండా వెంటనే తన కారు ఎక్కి వెళ్ళిపోయింది. ఇ దిలా ఉండగా ఈ మధ్య కాలంలోనే అభివృద్ధి పనులకు సంబంధించి వీరిద్దరి మధ్య మాటల యుద్ధం జరిగినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ కోల్డ్ వార్ఎప్పుడు చల్లారుతుందో లేదాఎంతవరకు దారితీస్తుందో వేచి చూడాల్సిందే మరి.

### విఘ్నేశ్వర అన్నప్రసాద ట్రస్ట్‌కు
## లక్ష రూపాయలు విరాళం



**అయినవల్లి, వార్తావళి, ఆగస్ట్ 27 :** అయినవిల్లి మండలం, అయినవల్లి ప్రముఖ ప్రసిద్ధి పుణ్యక్షేత్రం విఘ్నేశ్వర అన్నప్రసాద ట్రస్ట్ కు పోతుకుర్రు గ్రామ వాస్తవ్యులు శ్రీమతి శ్రీ బైర్రాజు వెంకట సుబ్బరాజు, అనురాధ దంపతులు శ్రీ విఘ్నేశ్వర స్వామి వారిని దర్శించి, అన్న ప్రసాద ట్రస్ట్ నకు విరాళంగా ఒక లక్ష రూపాయల డి.డిని ఆలయ సూపరింటెండెంట్ వారికి అందజేశారు. అర్చకులు ఆశీర్వచనం అందజేసి శేష వస్త్రముతో సత్కరించి శ్రీ స్వామివారి చిత్రపఠమును పత్రమును అందజేశారు.

# సంపాదకీయం

## ఉగ్రవాద ప్రేరేపిత కార్యకలాపాలు

భారత్‌పై కంట్లో నిప్పులుపోసుకుని మరీ వ్యవహరించడం మామూలు అయిన దాయాదికి ఇవుడు నలుమూలలనుంచి చిక్కులు ఎదురయ్యాయి. సౌదీ అరేబియాపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో ఆదేశం రాజునను కలిసేందుకు సైతం అనుమతులు లభించక ఆర్మీ చీఫ్ ముప్పుతిప్పలు పడ్డారు. చివరకు రిక్తహస్తంతోనే వెనుదిరిగాడు. అప్పటినుంచి సౌదీకి నచ్చచెప్పుకునేందుకు పొరుగుదేశం నానా తంటాలు పడుతోంది. ఉగ్రవాద సంస్థలు తమ దేశంలో లేవని, ఫలానా ఉగ్రవాది మాదేశంలో ఎక్కడా లేరని చెప్పుకుంటూ వచ్చిన పాకిస్తాన్ ఎట్టకేలకు ఇవుడు ఆర్థిక కార్యాచరణ శక్తి (ఎవటిఎఫ్) విధించిన గడువు సమీపిస్తుండటంతో బైటవడేందుకు నానా తంటాలు పడుతోంది. పేరుమోసిన అండర్‌వరల్ డాన్, ముంబయి పేలుళ్ల కుట్రదారుడు దావూద్ ఇబ్రహీం మాదేశంలో లేనేలేడని చెపుతూ వచ్చిన పాకిస్తాన్ ఎట్టకేలకు దావూద్ తమదేశంలోనే ఉంటున్నాడని అంగీకరించింది. వెనువెంటనే నాలుక్కరుచుకుని మళ్లీ మాటమార్చింది. దావూ(ద)స్తులు తమ దేశంలో ఉన్నాయ న్నామేకానీ దావూద్ తమ దేశంలో ఉన్నట్లుగా తమ ప్రకటనలు భావించకూడదని సమర్థించుకుంది. దీనితో ఇవుడు పాకిస్తాన్ ఉగ్రవాద ప్రేరేపిత కార్యకలాపాలు ఇప్పటికీ ప్రోత్సహిస్తునే ఉందన్న నిజాన్ని మరోసారి ఆదేశమే బైటపెట్టుకున్నట్లయింది. అంతేకాకుండా పాక్ తనకు అనుకూల మీడియాలో 88 మంది వ్యక్తులు సంస్థలతో కూడిన జాబితాను ప్రచురించి వాటిపై చర్యలు తీసుకుంటున్నట్లు విస్తృత ప్రచారం కల్పించింది. వీటిలో దావూద్ పేరుకూడా ఉండటంతో ఇక దావూద్ పాక్ లోనే ఉన్నాడన్న నిజం బైటవడింది. ఫ్రాన్స్ కు చెందిన అంతర్జాతీయ సంస్థ ఎవటిఎఫ్ గత సమావేశంలోనే పాక్ ఉగ్రకార్యకలాపాలను కట్టడి చేయనివక్షంలో గ్రేజాబితాలో ఉంచుతామని హెచ్చరించిన సంగతి తెలిసిందే. జూన్ 24న జరిగిన సమావేశంలో ఈమేరకు (జాబితాలో కొనసాగించాలనినిర్ణయించారు. దీనివల్ల పాకకు అంతర్జా తీయ సంస్థలనుంచి ఆర్థిక సాయం నిలిచిపోతుంది. ఎలాంటి రుణపరపతి ఉండదు. ఇతర సంపన్నదేశాల నుంచి కూడా నిధులరాక నిలిచిపోతుంది. పాక్ విదేశాంగ శాఖ మంత్రి ఖురేషీ సౌదీ అరేబియాపై నేరోపారేసు కోవడంతో ఇవుడు పాకిస్తాన్‌కు ఆదేశంనుంచి తెచ్చుకున్న అప్పులు, బకాయిలు చెల్లించాల్సి వస్తోంది. ముడిచమురు సరఫరాను కూడా సౌదీ నిలిపివేసింది. మరోపక్క భారత్ వైపు చైనా ప్రోద్బలంతో జరుగుతున్న చొరబాట్లను భారత్ సమర్థవంతంగా తిప్పికొడుతోంది. ఇక పాక్ ఉనికికే ప్రమాదంగా ఏర్పడుతున్న తరుణంలో ఇమ్రాన్‌ఖాన్ ప్రభుత్వం హడావుడిగా ఈ చర్యలకు ఉపక్రమించిందనే భావించాలి. మసూద్ అజర్, జయుర్ రెహ్మాన్ లక్వీ, హాఫీజ్ నయీద్ వంటి వారితోపాటు దావూద్ పేరును కూడా ప్రస్తావించడం వెనుక ఈ ఫ్రాన్స్ సంస్థ నిఘం నుంచి బైటపడేందుకేనని స్పష్టంగా తెలుస్తోంది. భారత్ నిరంతర కృషిఫలితంగా గతఏడాది మసూద్ లజర్ పేరును ఐక్యరాజ్యసమితి 1267 ఆంక్షలకమిటీ జాబితాలోకి తెచ్చింది. అదే ఏడాది పాకిస్తాన్ భద్రతామండలికి లేఖ రాస్తూ మసూద కు తినడానికి డబ్బుల్లేవని బ్యాంక్ ఖాతాల్లో సొమ్ము వాడుకోడానికి అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది. దీనిపై మండలికూడా అంగీకరించడంతో ఇక ఆతడి పేరు ఉగ్ర జాబితాలో చేర్చిన ప్రయోజనం ఏమిటన్నది కనిపించలేదు. ఎటిపై ఆంక్షలు విధించిన వెంటనే జమాత్ ఉదవా పేరుతో కార్యకలాపాలు ప్రారంభించారు. ఇక దావూద్ వరంగా చూస్తే తీవ్ర అనారోగ్యంతో ఉన్నట్లు చాలా వార్తలు వచ్చాయి. కరోనాసోకి మరణించినట్లు కూడా జూన్లో ప్రచారం జరిగింది. ఇదేమి వాస్తవం కాదని పాకిస్తాన్ తాజా ప్రకటనలు స్పష్టంచేస్తున్నాయి. కొంతమేర పాకిస్తాన్‌కు ఆర్థిక వరంగా ముస్లిం సంపన్న దేశాల మద్దతు కొనసాగుతూ వచ్చింది. పాక్ ఆర్మీచీఫ్, పాక్ విదేశాంగ మంత్రుల వ్యాఖ్యలతో సౌదీ అరేబియా వంటి సంపన్న దేశాలనుంచి సాయం నిలిచిపోయింది. దీనితో పాకిస్తాన్ పరిస్థితి నానాటికీ అధ్వాన్నస్థితికి చేరుతున్నదనడంలో ఎలాంటి సందేహం లేదు. కాగా ఇప్పటికే పాకిస్తాన్ వాణిజ్యంపై భారత్ ఆంక్షలున్నాయి. సరిహద్దుల్లో ఉగ్రవాదం పాక్ చలవేనని అమెరికా వంటి దేశాలు ఇప్పటికే హెచ్చరిస్తున్నాయి. తూర్పు లడక్ ప్రాంతంలో కూడా పాక్ ప్రోద్బలంతో చైనా మరింత దూకుడు పెంచిందన్నది నిర్వివాదాంశం.

## చరిత్రలో ఆగస్ట్ 28 — దాట్ల సత్యనారాయణరాజు జయంతి

**1749 : జర్మనీ రచయిత గేథే జననం (మ.1832).**
**1901 : దక్షిణభారత దేశపు నేపథ్యగాయని కానుకొల్లు చంద్రమతి జననం.**
**1904 : ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు మరియు భారత పార్లమెంట్ సభ్యులు దాట్ల సత్యనారాయణ రాజు జననం (మ.1973).**
**1934 : దక్షిణభారత దేశపు నేపథ్యగాయని ఆర్కాట్ పార్థసారధి కోమల జననం.**
**1958 : ప్రముఖ రచయిత, నటుడు మరియు నాటక కర్త భమిడిపాటి కామేశ్వరరావు మరణం (జ.1897).**
**1959 : తెలుగు సినీరంగ నటుడు సుమన్ తల్వార్ జననం.**
**1969 : ఫేస్‌బుక్ ముఖ్య ఆపరేటింగ్ అధికారిణి షెరిల్ శాండ్‌బర్గ్ జననం.**
**1983 : శ్రీలంక క్రికెట్ జట్టుకు చెందిన క్రీడాకారుడు. ఫాస్ట్ బౌలింగ్ వేయడంలో నేర్పరి లసిత్ మలింగ జననం.**
**1988 : ప్రముఖ రాజకీయ నాయకుడు చీకటి పరశు రామనాయుడు మరణం (జ.1910).**
**2006 : రంగస్థల, సినిమా నటుడు, రచయిత, దర్శకుడు డి.వి.నరసరాజు మరణం (జ.1920).**

పశ్చిమ గోదావరి జిల్లాలోని పోడూరు గ్రామం ఈయన జన్మస్థలం. ఈయన 1904, ఆగష్టు 28 న జన్మించాడు. కల్నల్ డి.యస్.రాజుగా ప్రసిద్దుడైన దాట్ల సత్యనారాయణ రాజు ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు, భారత పార్లమెంట్ సభ్యుడు. ఈయన తలిదండ్రులు దాట్ల రామఛంద్రరాజు, అచ్చయ్యమ్మ. ఈయన ప్రాథమిక, ఉన్నత విద్యలు స్వగ్రామమైన పోడూరు లోనే పూర్తి అయినవి. తదనంతరం 1924 లో విశాఖపట్టణం లో ఆంధ్ర వైద్య కళాశాల మొదటి బాచ్ ఎమ్.బి.,బి.యస్.లో చేరి 1929 లో విద్య పూర్తి చేసుకొని అదే సంవత్సరము లండన్ లో ప్రసిద్ధి చెందిన రాయల్ కాలేజీలో మొదట ఫిజీషియన్ గా ఉత్తీర్ణుడైన తరువాత ఇటలీ లో వి.యన్.ఐ లో టి.బి. స్పెషలైజ్ చేసాడు.



తదనంతరం ఎల్,ఆర్,సి,పి,యమ్,ఆర్,సి,యస్ ఇంగ్లండులో పూర్తి చేసి తదనంతరం ఆర్,సి,సి,పి మేజర్ ఐ యమ్ యస్ రిటైర్డు ఎక్స్ కల్నల్ ఐ ఎన్ ఏ డైరెక్టర్, కన్సల్టింగ్ ఫిజీషియన్‌గా 1932 లో స్వదేశానికి తిరిగి వచ్చాడు. తదనంతరం కొంతకాలం పోడూరు లోనే ప్రాక్టీసు చేసి 1934 లో ఇండియన్ మెడికల్ సర్వీసులో ఉద్యోగము చేపట్టినాడు. ఈయన భారత సైన్యంలో 1934 నుండి 1945 వరకు మేజర్‌గా ఉన్నాడు. ఆయన కాకినాడలో గల మెడికల్ ఎడ్యుకేషన్ సొసైటీకి వ్యవస్థాపక అధ్యక్షుడు. 1958 లో కాకినాడ లో గల రంగరాయ మెడికల్ కళాశాల ఈయన ఆధ్వర్యంలో స్థాపించబడింది. ఈ కాలేజి ప్రధాన లక్ష్యం వైద్య విద్యను అభివృద్ధిచేయుట, వైద్య పరిశోధనలు చేయుట, స్వచ్ఛందంగా వైద్య సహాయాలు చేయుట. ముళ్లపూడి హరిశ్చంద్ర ప్రసాద్ ఈ కాలేజీ స్థాపనకు 5 లక్షల రూపాయలు విరాళంగా యిచ్చిరి. ఆయన అభ్యర్థనపై ఈ కళాశాల పేరును పెండ్యాల రంగారావు, జమీందారు, ముళ్లపూడి వెంకట రాయుడు మెమోరియల్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ గా మార్చబడింది. ఆయన 2వ, 3వ, 4వ, లోక సభకు రాజమండ్రి నియోజకవర్గం నుండి 1957,1962, 1967 లలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికైనాడు. ఆయన 1962-64లో డిప్యూటీ వైద్య మంత్రిగా, 1964-66 లో రక్షణ శాఖలో డిప్యూటీ మంత్రిగా ఉన్నాడు. ఈయన 1973 లో మరణించాడు.

## రాధాకృష్ణుల సేవాభాగ్యం

రాధాకృష్ణులు వేర్వేరు కాదని, శ్రీకృష్ణుని అంతర్గత శక్తియైన 'హ్లాదినీ శక్తి' స్వరూపమే ఆమె అని 'శ్రీ చైతన్య చరితామృతం' వెల్లడించింది. సుమారు 5,000 సంవత్సరాల కిందట భగవంతుడు భూమ్మీద అవతరించి తన లీలలను ప్రదర్శించి నప్పుడు రాధారాణి కూడా ఆవిర్భవించింది. ఒకనాడు వృషభాను మహారాజు యమునా నదీతీరాన స్నానానికి వెళ్లాడు. నదిలో ఒక బంగారు పద్మం తేలియాడుతూ వేయి సూర్యుల కాంతితో ప్రకాశిస్తూ కనిపించింది. వెంటనే నదిలోకి దిగి దాని దగ్గరకు వెళ్లగా, అందులో ఎంతో అందమైన, ప్రకాశవంతమైన ఒక పాపను చూశాడు. ఆ పాపను ఇంటికి తీసుకువచ్చి తన భార్యయైన కీర్తిదకు చూపించగా, ఆమె పరమా నందభరితురాలైంది. సంతానం లేని ఆ దంపతులు ఆ పాప ను అల్లారుముద్దుగా పెంచుకోసాగారు. కానీ, ఆ పాప ఎన్ని రోజులైనా కళ్లు తెరువకపోవటంతో వారు చాలా బాధపడ్డారు. నారదముని సలహాతో ఆమె పుట్టినరోజు సంబురాలను ఎంతో ఘనంగా ఏర్పాటుచేశారు. ఆ వేడుకలకు ఆహ్వానం పొందిన నందమహారాజు దంపతులు కూడా కృష్ణబలరాములతో కూడివచ్చారు. అప్పుడు చిన్ని కృష్ణుడు నేల మీద పాకుతూ ఆ ఉయ్యాల దగ్గరికి వెళ్లి రాధారాణిని చూడటంతోనే ఆమె కళ్ళు తెరిచింది. ఆమె తదేకంగా శ్రీ కృష్ణుడినే కొంచెం సేపు చూస్తుండి పోయింది. రాధారాణి కళ్ళు తెరుచుకోవడంతో వృషభాను, కీర్తిద దంపతుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. అక్కడున్న వారంతా అది చూసి ఆనందపరవశులయ్యారు. పద్మపురాణం, పాతాళకాండలో శ్రీమతి రాధారాణి సర్వోన్నత శ్రేష్ఠ స్థానాన్ని గురించిన వివరాలున్నాయి.



రాధారాణి శ్రీ కృష్ణునకు అత్యంత ప్రియతమురాలు. 'రాధాకుండం' అనే కొలను కూడా అత్యంత ప్రియమైంది. గోపికల్లో రాధయే శ్రీ కృష్ణునకు పరమ ప్రియురాలు. రాధారాణియే శ్రీకృష్ణుని పట్టమహిషి అని కూడా 'బృహత్ గౌతమీయ తంత్రం' పేర్కొన్నది. దివ్య దేవతా స్వరూపిణి అయిన రాధారాణి శ్రీకృష్ణుని అర్ధాంగి. లక్ష్ములలో ఆమెయే ప్రధానురాలు. సర్వాకర్ష కుడైన భగవానుని ఆకర్షించే సమస్తాకర్షణలూ ఆమెలో ఉన్నాయి. ఆమెయే దేవదేవుని ఆది అంతరంగశక్తి. శ్రీమద్భాగవతంలో శ్రీ శుక మునీంద్రులవారు 'రాధ' అనే నామాన్ని ప్రస్తావించిన వైనం 'దశమస్కంధం'లో (10.30.28) చూస్తాం. 'అనయారాధితో నూనం భగవాన్ హరిరీశ్వరః' అనే ఈ శ్లోకంలోని 'ఆరాధితః' అనే మాట రాధారాణిని సూచించేదని శ్రీల విశ్వనాథ చక్రవర్తి ఠాకూరుల వారు తమ భాష్యరచనలో తెలిపారు. శ్రీ కృష్ణుని ఆరాధనకు ప్రతిరూపమే శ్రీమతి రాధారాణి. శ్రీ కృష్ణుని సేవించటంలోనే ఆమె ఎంతో ఆనందాన్ని పొందుతుంది. నిత్యం ఆ దేవదేవుని సేవలో నిమగ్నులై ఉండే లక్ష్మీదేవి, గోపికలకు సైతం రాధారాణియే మూలాధారం. ఈ విషయాన్ని ఆచార్య బలదేవ విద్యాభూషణుల విరచితమైన 'వేదాంత శ్యమంతకం' వెల్లడించింది. 'సమస్త అవతారాల్లో ఏ విధంగా శ్రీకృష్ణుడే స్వయం భగవంతునిగా పరిగణించబడుతాడో, అదేవిధంగా లక్ష్మీదేవి సమస్త అవతారాలకు శ్రీమతి రాధారాణియే ఆదిమూలమై ఉన్నది' (వేదాంత శ్యమంతక (2.37). కనుక, భక్తిమార్గంలోకి ప్రవేశించిన వారందరికీ రాధారాణి చరణాశ్రయమే సర్వశ్రేయస్కరం. ఆమె కృపలేనిదే శ్రీ కృష్ణుని సమీపించడం అసాధ్యం. అందుకే, భక్తులు ముందుగా రాధారాణి కృపను అర్థిస్తారు. తల్లి అనుగ్రహిస్తే తండ్రి తేలిగ్గా ప్రసన్నుడైనట్లు శ్రీకృష్ణుడు వెంటనే వారిని కరుణిస్తాడు. 'రాధాకృష్ణుల సేవాభాగ్యాన్ని' అనుగ్రహించమని ప్రార్థించే సులభమైన మార్గమే 'హరేకృష్ణ' మహామంత్రం. ఇందులోని 'హరే' అనే నామం సైతం శ్రీకృష్ణుని అంతర్గత శక్తియైన రాధారాణిని సూచిస్తుంది. 'హరేకృష్ణ' మంత్రాన్ని నిత్యం జపించడం వల్ల కలి కల్మషాల నుంచి విముక్తులమై, రాధాకృష్ణుల అనుగ్రహాన్ని తప్పక పొందగలం.

## కైకను మందలించిన సుమంత్రుడు

(నిన్నటి తరువాయి)


దశరథుడు. వారిస్తున్నట్టుగా, రాముణ్ణి గట్టిగా కౌగిలించుకున్నాడతను. కన్నీరు పెట్టుకున్నాడు. స్పృహతప్పిపోయాడు. మహారాజు పరిస్థితిని చూసి, బాధపడుతూ మంత్రి సుమంత్రుడు కూడా మూర్ఛిల్లాడు. కాస్సేపటికి ఇద్దరూ సేదదీరారు. చుట్టూ దడి కట్టినట్టుగా భార్యలు నిల్చున్నారు. వారిలో కైక కోసం చూశాడు దశరథుడు. కనిపించలేదామె. వెనుక ఎక్కడో ఉండి ఉంటుందనుకున్నాడు. సుమంత్రుణ్ణి దగ్గరగా పిలిచాడు. అతనితో గుసగుసగా చెప్పాడిలా. "మంత్రిగా నీ బాధ్యత నువ్వు నిర్వర్తించు. ఆఖరి ప్రయత్నం చేసి చూడు. కైక దారికి రావాలి. రామ వనవాసం ఆగిపోవాలి. ఆ పైన దైవేచ్ఛ." "ఆజ్ఞ" అన్నాడు సుమంత్రుడు. ఒక్క ఉదుటన లేచాడు. పెద్దగా కేకేశాడు. "కేకేయరాజపుత్రీ" ఆ కేకకి, అటుగా మంథరసహా నిల్చున్న కైక భయపడ్డది. ఎవరది? ఎవరిది ఆ కేక అన్నట్టుగా చూసింది. విసురుగా వస్తున్న మంత్రికి దారిచ్చేందుకు దశరథుని భార్యలు తొలగిపోయారు. దాంతో ముందుకు వచ్చి నిలిచాడు సుమంత్రుడు. కైకను చూశాడు. పళ్ళు పటపటమని కొరికాడు. "రాణీ కైకా! నువ్వు చాలా క్రూరంగా ప్రవర్తిస్తున్నావు. మహారాజు మేరునగధీరుడు. అలాంటి మహారాజును కిందకి కూలదోశావు. నీకిది తగదు." అన్నాడు. "మంత్రివర్యా! మీరు మితిమీరి మాట్లాడుతున్నారు, హద్దుల్లో ఉండి ప్రవర్తించండి." కోపగించుకున్నది కైక. "నేను హద్దుల్లోనే ఉన్నాను తల్లీ, నువ్వే హద్దుమీరి ప్రవర్తిస్తున్నావు. శ్రీరాముణ్ణి అడవులపాలు చేస్తున్న పాపం ఊరకనే పోదు. మహర్షుల శాపాగ్నికి నువ్వు దగ్ధమైపోతావు. నువ్వు నిల్చున్నచోట భూకంపం వస్తుంది. నిన్ను ఆ భూదేవి కూడా భరించలేదు. హుఁ! అయినా నిన్ను అని ఏం లాభంలే? ఎంతయినా నీది తల్లిపోలిక. నీ తల్లిలాగానే నువ్వూ ప్రవర్తిస్తున్నావు. పానకం పోసి పెంచినంత మాత్రాన వేపాకు తియ్యగా ఉండదు. పాలు పోసి పెంచినంత మాత్రాన పాము విషం కక్కకుండా ఉండదు. నువ్వూ అలాగే ప్రవర్తిస్తున్నావు." అన్నాడు సుమంత్రుడు. "నా ప్రవర్తన సంగతి తర్వాత, ముందు మీ ప్రవర్తన మార్చుకోండి. రాణులతో మంత్రులు ఇలా గేనా సంభాషించేది?" అడిగింది కైక. "రాజ్యక్షేమం కోసం మంత్రులు ఎలాగైనా సంభాషిస్తారు. ఎంతకైనా తెగిస్తారు." అన్నాడు సుమంత్రుడు. తెగించి సుమంత్రుడు తన తల్లి కథ చెబుతాడా ఇప్పుడు? తెలియని వారికి కూడా తల్లి మంకుతనం తెలియజెప్పి, తనని అల్లరిపాలు చేస్తాడా? తలపట్టుకుంది కైక. కళ్ళు మూసుకున్నది. తల్లి మొండిపట్టుదల కథలు కథలుగా విన్నది తాను. అది గుర్తు చేసుకున్నదామె. కైక తండ్రి అశ్వపతి పిపీలికాది జంతువుల భాషలన్నీ గ్రహించ గలిగేవాడు. అవేం మాట్లాడుకుంటున్నవీ వినగలిగే వాడు. ఓ సిద్ధుని ద్వారా ఆ విద్యను నేర్చుకున్నాడతను. అయితే జంతువుల మాటలను అతను వినడమేగాని, అవేం మాట్లాడుకున్నదీ ఇతరులకు ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పకూడదు. చెబితే తల పగిలి మరణిస్తాడతను. ఒకనాడు భార్యసహా అశ్వపతి పాన్పుమీద పవళించాడు.



సమీపంలో రెండు చీమలు సంచరించడాన్ని గమనించాడు. అవి మాట్లాడుకున్నది విన్నాడు. వాటి మాటలకు అతనికి నవ్వు వచ్చింది. పగలబడి నవ్వాడు. హఠాత్తుగా పగలబడి నవ్వుతున్న భర్తను చూసి ఆశ్చర్యపోయింది భార్య. లేచి కూర్చుంది. 'ఎందుకండీ అంత నవ్వు? ఏమైంది?' అడిగింది. చెప్పలేదు అశ్వపతి. 'నన్ను చూస్తే నవ్వులాటగా ఉందా?' రెట్టించింది. సమాధానం లేదు భర్త దగ్గర నుంచి. 'మిమ్మల్నే అడుగుతున్నది, అకారణంగా ఎందుకంత గట్టిగా నవ్వారు.?' సమాధానం కోసం పట్టుబట్టిందామె. అప్పుడిలా చెప్పాడు అశ్వపతి. 'దేవీ! ఇటు చూడు, ఇదిగో, ఇక్కడ రెండు చీమలు సంభాషించుకుంటున్నాయి. వాటి మాటలకు నవ్వు వచ్చింది.' అన్నాడు. 'చీమలు మాట్లాడుకుంటున్నాయా? మీరు విన్నారా? విన్న మాటలకు నవ్వుకున్నారా? చిత్రంగా ఉందే.' అన్నదామె. భర్తను పరిశీలనగా చూసింది. అడిగిందిలా. "అంత నవ్వు తెప్పించేట్టుగా అవేం మాట్లాడుకున్నాయో, చెప్పండి.' ఆ ప్రశ్న ఊహించలేదు అశ్వపతి. దిగ్భ్రాంతి చెందాడు. చెమటలు పట్టిపోయాడు. 'మిమ్మల్నే అడుగుతోంది, చెప్పండి." చెప్పకూడదు దేవీ" "ఎందుకు చెప్పకూడదు?" "చెబితే నా తల పగిలి నేను చచ్చిపోతాను." "చెప్పకపోతే నా తల పగిలి నేనూ చచ్చిపోతాను. మీరు చెప్పి తీరాలి.' పట్టుబట్టిందామె. ఎంత చెప్పినా వినిపించుకోలేదు. చెప్పి తీరాలన్నది. కోపగించుకున్న అశ్వపతి, వదిలేశాడామెను. ఆమెను రాజ్యం నుంచి బహిష్కరించాడు. కళ్ళు తెరిచింది కైక. "తల్లి కథను గుర్తు చేసుకున్నావు కదా! చేజేతులా నీ తల్లి ఎంత చేటు తెచ్చుకుందో అర్థమైంది కదా? నా మాట విను కైకమ్మా! నిండుసభలో మహారాజు చేసిన ప్రకటనను గౌరవించు. రాముణ్ణి రాజుని చెయ్యి." అన్నాడు సుమంత్రుడు. ఆ మాటలకు సన్నగా నవ్వింది కైక. అలక్ష్యంగా చూసిందతన్ని. సామదానభేద దండోపాయాలన్నీ ప్రదర్శిం చాడు సుమంత్రుడు. రకరకాలుగా చాకచక్యంగా మాట్లాడాడు. కైక మారుతుందని, మనసు మార్చుకుంటుందని ఆశించాడు. కాని జరగలేదది. కైక మారలేదు సరికదా మరింత మొండిగా తయారయ్యిందామె. (మిగతా రేపటి సంచికలో)

## 'విటమిన్ డి' ఎక్కువైనా ప్రమాదమే..

ఇప్పటివరకు విటమిన్ డి శరీరానికి చాలా అవసరం. ఉదయాన్నే వచ్చే సూర్యరశ్మి నుంచి విటమిన్ డి పొందడం శ్రేయస్కరం అనే తెలుసు. కానీ మనకు తెలియనివి చాలా ఉన్నాయి. శరీరంలో విటమిన్ డి తక్కువైతే ఎన్ని రోగాలకు దారితీస్తుందో ఎక్కువైనా అంతే ప్రమాదం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. మరి విటమిన్ డి ఎక్కువవడం వల్ల ఏం జరుగుతుదో తెలుసుకుందాం.




హైపర్‌కాల్సేమియా :
శరీరంలో విటమిన్ డి అధిక స్థాయిలో ఉండడం వల్ల శరీరంలో క్యాల్షియం అనుచితంగా ఉంటుంది. ఎక్కువ క్యాల్షియం కలిగి ఉండడం వల్ల ఆకలి తగ్గడం, మలబద్దకం, వికారం, అధిక రక్తపోటు వంటి మరిన్ని దుష్ప్రభావాలు ఏర్పడుతాయి.

మూత్రపిండాలకు హానికరం :
విటమిన్ డి ఎక్కువగా మూత్రపిండాల వ్యాధులను పెంచుతుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. కిడ్నీ సమస్యలు ఉన్నవాళ్లు ముందుగా వైద్యుడిని సంప్రదించిన తర్వాతే డైట్ విషయంలో విటమిన్ డి సప్లిమెంట్లను చేర్చుకోవాలి.

జీర్ణ సమస్యలు :
శరీరంలో విటమిన్ డి, కాల్షియం ఎక్కువైతే కడుపునొప్పి, మలబద్ధకం, విరేచనాలు వంటి అనేక జీర్ణ సమస్యలకు దారితీస్తుంది. ఇవి ఇతర ఆరోగ్య సమస్యలకు కూడా సంకేతాలు కావచ్చు.

ఎముకలు బలహీనపడటం :
విటమిన్ డి పుష్కలంగా ఉంటే ఎముకలు దృఢంగా ఉంటాయని తెలిసిందే. కానీ విటమిన్ డి ఎక్కువైతే ఎముకలను ప్రభావితం చేస్తుంది. కాబట్టి ఎముకలను ఆరోగ్యంగా ఉంచడానికి క్యాల్షియం, విటమిన్ డిని తగిన పరిమాణంలో తీసుకోవాలి.


వికారం, వాంతులు :
శరీరంలో అధికంగా కాల్షియం ఉండడం వల్ల వికారం, వాంతులు, ఆకలి వేయకపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి ప్రతిరోజూ ఎంత పరిమాణంలో విటమిన్ డి ఆహారం తీసుకోవాలో వైద్యుడిని సంప్రదించడం మంచిది.

## నీటిలో ఇది కలుపుకొని తాగితే పొట్ట మాయం!



ఈ రోజుల్లో స్లిమ్‌గా ఉన్నా కూడా బొజ్జ వస్తుంది. కారణం ఎక్కువసేపు కూర్చోవడమే. అలా కూర్చోకుండా ఉందామంటే కుదరదు. రోజులు గడవాలంటే ఉద్యోగం చేయాల్సిందే. మరి పొట్ట పెరగకుండా కంట్రోల్‌లో ఉంచుకోవాలంటే ప్రతిరోజూ నీటిలో వాము లేదా వోమ కలుపుకొని తాగాలి అంటున్నారు ఆరోగ్య నిపుణులు. అంతేకాదు.. మరికొన్ని పనులు చేసినా కూడా పొట్ట తగ్గుతుంది. అవేంటంటే.. బొజ్జ వస్తుందని ప్రతిఒక్కరూ డైట్ ఫాలో అవుతున్నారు. వారి డైట్‌లో వాము తప్పనిసరిగా ఉండాలి. ఉదయాన్నే లీటరు నీటిలో టీస్పూన్ వాము వేసి బాగా మరిగించాలి. ఈ నీరు చల్లారిన తర్వాత రోజంతా కొంచెం కొంచెంగా తాగుతూ ఉండాలి. తిన్న ఆహారం జీర్ణం అవ్వడానికి వాము ఎంతో ఉపయోగపడుతుంది. అలాగే బరువు త్వరగా తగ్గుతారు. పొట్ట చుట్టూ ఉన్న కొవ్వు కూడా వేగంగా తగ్గుతుంది. వాము ఒక్కటే కాదు సబ్జా గింజలు కూడా అంతే బాగా పనిచేస్తాయి. ఇందులో విటమిన్ ఏ, ఈ, కే, బీ లు పుష్కలంగా ఉంటాయి. సబ్జా గింజల్లో ఉండే క్యాల్షియం, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్లు, కాపర్, ఫైబర్ వంటి పోషకాలు శరీరానికి పోషణ అందేలా చేస్తాయి. ఈ పోషకాలన్నీ బరువు తగ్గించడానికి ఉపయోగపడుతాయి. రోజూ అన్నమే కాకుండా వారానికి మూడు రోజులు గోధుమరవ్వను ఆహారంలో చేర్చుకుంటే శరీరంలోని కొవ్వును కరిగించుకోవచ్చు. శరీరానికి చల్లదనాన్నిచ్చే పెసర్లు బరువు తగ్గించడానికి కూడా ఉపయోగపడుతాయి. ఇవి బాడీలోని కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి సహకరిస్తాయి. ప్రతిరోజూ ఒక కప్పు పెసర్లను ఉడకబెట్టుకొని తింటే చాలామంచిది. లేదంటే వాటిని మొలకెత్తించుకొని తింటే ఆరోగ్యానికి మరింత మేలు చేస్తుంది.

" అంతరాత్మ 'ఇది తప్పు' అని చెప్పినా, ఇతరుల మెప్పు కోసమో, తాత్కాలిక ప్రయోజనం కోసమో ఒకరికి అనుకూలంగా నిర్ణయం తీసుకోవడం అనైతికం "



– మహాత్మా గాంధీ

ఆ.వె.
రుచి కరమగుతిండి రుచించు నోటికి,
మంచి మాట వెడల మధుర మగును
బంధమపుడెపెరిగి
బలపడుగావుత
తెలిసి మెలగుమయ్య!
తెలుగువాడ!




– మల్లాది సోమేశ్వర శర్మ, 9603995769

**రెండు పరిస్థితులలో మౌనం వహించాలి**

**1. నీ మాటలలోని భావాలని ఎదుటివారు అర్థం చేసుకోలేరు అని అనిపించినప్పుడు.**

**మాటల అవసరం లేకుండానే ఎదుటివారు మిమ్మల్ని అర్థం చేసుకోగలు గుతున్నప్పుడు**




– అబ్దుల్ కలాం



# దీపిక చిత్రం తిరిగి సెట్స్‌పైకి

'కపూర్ అండ్ సన్స్'తో భారీ విజయం అందుకున్న షకున్ బత్రా దర్శకత్వంలో ఓ చిత్రం ఈ ఏడాది మార్చిలో మొదలైంది. ఇందులో దీపికా పదుకొణె, అనన్యాపాండే, సిద్ధాంత్ చతుర్వేది ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. చిత్రీకరణ మొదలైన కొన్ని రోజులకే కొవిడ్ ప్రభావంతో సినిమా చిత్రీకరణ తాత్కాలికంగా ఆగి పోయింది. తాజాగా కేంద్రం చిత్రీకరణలకు అనుమతులు ఇవ్వడంతో తమ సినిమాను వచ్చే నెల్లో తిరిగి సెట్స్ మీదకు తీసుకెళ్లేందుకు సన్నాహాలు మొదలుపెట్టింది చిత్రబృందం. ఈ చిత్రంలోని కొంత భాగాన్ని శ్రీలంకలో తెరకెక్కించాలనుకున్నారు. కానీ విదేశాలకు వెళ్లి షూటింగ్ చేయడానికి మరింత సమయం పట్టేలా ఉంది. ఈ నేపథ్యంలో వచ్చేనెల్లోనే గోవాలో 25 రోజుల పాటు షూటింగ్ చేయనున్నారని సమాచారం.





# సోలో బ్రతుకే సో బెటర్' సాంగ్ వచ్చేసింది!

ఎప్పటికప్పుడు విభిన్న కథలను ఎంచుకుంటూ కెరీర్‌లో ముందుకు సాగుతున్న యువ కథానాయకుడు సాయి ధరమ్ తేజ్. ఒకప్పుడు 'పిల్లా నువ్వులేని జీవితం' అంటూ ప్రేక్షకులను పలకరించిన ఈ యువ హీరో.. ఇప్పుడు 'సోలో బ్రతుకే సో బెటర్' అంటున్నాడు. సుబ్బు దర్శకత్వంలో సాయి తేజ్ నటిస్తున్న ఈ చిత్రంలో నభా నటేష్ కథానాయిక. ఇందులోని "హే ఇది నేనేనా.. హే ఇది నిజమేనా" అంటూ సాగే గీతాన్ని చిత్ర బృందం బుధవారం అభిమానులతో పంచుకుంది. తమన్ స్వరాలు సమకూర్చిన ఈ పాటను సిధ్ శ్రీరామ్ ఆలపించారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ దశలో ఉంది. 'సోలో బ్రతుకే ..' తర్వాత మిస్టరీ థ్రిల్లర్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు సాయి తేజ్ తెలిపారు. ఇందుకు సబంధించిన పోస్టర్‌ను సైతం ఇటీవల విడుదల చేశారు. ఈ చిత్రానికి సుకుమార్ స్క్రీన్‌ప్లే అందించడం విశేషం. కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్‌వీసీసీ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ సినిమాలోని నటీనటులు, ఇతర సాంకేతిక బృందం, టైటిల్ ఇతర వివరాలను త్వరలోనే వెల్లడించనున్నారు. సాయి ధరమ్ తేజ్ వరుస అపజయాల తర్వాత గతేడాది 'చిత్రలహరి', 'ప్రతి రోజూ పండగే'చిత్రాలతో మంచి విజయాలను అందుకున్నారు.

# బిగ్ బాస్ బేబి బికినీ బీచ్ సెలబ్రేషన్స్



తెలుగమ్మాయి తేజస్వి మదివాడ గట్స్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకపోయినా సినీపరిశ్రమలో నిలదొక్కుకునేందుకు తనని తాను ట్యూన్ చేసుకునే విధానం సాటి వారిలో స్ఫూర్తి నింపుతోంది. తెలుగులో అడపాదడపా మల్టీస్టారర్ సినిమాల్లో నటిస్తూనే సోలో నాయికగా మంచి అవకాశాల కోసం ప్రయత్నిస్తూనే ఉంది.బిగ్ బాస్ తెలుగు తనకు అంతో ఇంతో క్రేజ్ ను తెచ్చింది. అటుపై బుల్లితెర షోల్లోనూ తేజస్వి మెరుపులు మెరిపించింది. ప్రస్తుతం టాలీవుడ్ లో ఆశించిన ఆఫర్లు అయితే లేవు. అయినా ప్రయత్నం మాత్రం విడవలేదు. 2017లో బాబు బాగా బిజీ.. బాలకృష్ణుడు చిత్రాల్లో నటించింది. మన ముగ్గురి లవ్ స్టోరి అనే వెబ్ సిరీస్ లోనూ నటించింది. టాలీవుడ్ లో కాస్టింగ్ కౌచ్ నేపథ్యంలో రూపొందుతున్న కమిట్ మెంట్ అనే వివాదాస్పద సినిమాలోనూ తేజస్వి నటిస్తోంది.ఈ సినిమాకి సంబంధించి వేడెక్కించే పోస్టర్లు ఇప్పటికే అంతర్జాలంలోకి రిలీజై వైరల్ అయ్యాయి. సినీపరిశ్రమలో అమ్మాయిలు అవకాశాల కోసం వెతికే క్రమంలో ఎదురయ్యే వేధింపుల ఫర్వంపై సినిమా ఇది. ఇంతకుముందు రిలీజ్ చేసిన లుక్ ని బట్టి ఎంత బోల్డ్ గా ఉండబోతోందో అర్థమవుతోంది. అదంతా సరే కానీ.. తేజస్వి ఇటీవల ఇన్ స్టా మాధ్యమంలో ఎంత స్పీడ్ గా ఉంటోందో చూస్తున్నదే.తాజాగా బీచ్ లో సరిగంగ స్నానాలాడుతున్న ఫోటోని తేజస్వి షేర్ చేసింది. చారల బికినీలో తెలుగమ్మాయి దుమారమే రేపుతోంది. గాల్లోకి లేచిన నీటి బిందువులు తేజస్వి ముఖంపైకి దూసుకొస్తుంటే తేజస్వి చిద్విలాసం మైమరిపిస్తోంది. మొత్తానికి సముద్ర తీరాన తడిపొడి తపనల తమకం ఫలించే రోజొచ్చిందనే చెప్పాలి. మునుముందు వెబ్ సిరీస్ లతో ఈ అమ్మడు హీట్ పెంచేసే అవకాశం కనిపిస్తోంది. ఇక పైనా ఇన్ స్టాలో వరుసగా బికినీ ట్రీట్ కి కొదవేమీ ఉండదనడంలో ఎలాంటి సందేహం లేదు.

# నితిన్ 'అంధాధున్'లో శ్రియ కీలక పాత్ర!?

టాలీవుడ్ యంగ్ హీరో నితిన్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజిబిజీగా గడుపుతున్నాడు. 'భీష్మ' చిత్రం నితిన్ కెరియర్‌లో కాస్తో కూస్తో బలాన్నిచ్చిందని చెప్పుకోవచ్చు. త్వరలోనే 'రంగ్ దే' మూవీతో అభిమానుల ముందుకు రాబోతున్నాడు. ఇప్పటికే షూటింగ్ దాదాపు పూర్తవ్వడంతో తన నెక్ట్స్ మూవీ బాలీవుడ్‌లో సూపర్ హిట్‌గా నిలిచిన 'అంధాధున్' చిత్రాన్ని తెలుగులో రీమేక్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాడు. ఈ చిత్రానికి మేర్లపాక గాంధీ దర్శకత్వం వహిస్తున్నాడు.'అంధాధున్' ఒరిజినల్ మూవీలో సీనియర్ నటీమణి టబు నటించి మెప్పించింది. ఈ సినిమాకు ఆమె పాత్రే కీలకం. అయితే ఆమె పాత్రలో ఎవర్ని తీసుకోవాలి..? టబునే తీసుకుంటే ఒరిజినాలిటి బాగుంటుంది కదా..? అని ఆలోచించినప్పటికీ వర్కవుట్ కాలేదట. ఆ సీనియర్ భామ ఏకంగా కోటి రూపాయిలు డిమాండ్ చేసిందట. వామ్మో.. కోటి రూపాయిలివ్వాలా అని వద్దనుకున్నారట. ఆ తర్వాత గోవా బ్యూటీ ఇలియానాను అడగ్గా మారుమాట చెప్పకుండా తాను ఇలాంటి పాత్ర చేయలేనని తేల్చి చెప్పేసిందట. ఇక ఫైనల్‌గా శ్రియ, ప్రియమణి, మమతామోహన్ దాస్ ఇలా ఇంకొందర్ని సంప్రదించారట.ఫైనల్‌గా ఈ కీలక పాత్రలో నటించడానికి శ్రియను సంప్రదించగా 'నేను రెడీ' అని గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందట. సో ఇన్నాళ్లుగా వెతికిన.. వెయిట్ చేసినప్పటికీ సరైన నటీమణే దొరికిందని చిత్రబృందం ఫీలవుతోందట.



# విలాసాల భవంతిలో భూమి విరహ గీతం

మొన్నటికి మొన్న గణపతి బప్పా మోరియా!! అంటూ భూమి పెడ్నేకర్ సంబరాలు ఆన్ లైన్ లో వైరల్ అయ్యాయి. కుటుంబ సమేతంగా విఘ్నవినాయకుని పూజించింది ఈ బ్యూటీ. ఇంట్లో గణపతి విగ్రహాలను తయారుచేసే పర్యావరణ అనుకూల పద్ధతులను ఎన్నుకోవాలని భూమి గత వారం ప్రజలను కోరింది. "ఇది నాకు చాలా ఇష్టమైన పండుగ. నా కుటుంబంలో సంవత్సరాలుగా గణపతి ఉత్సవం జరుపుకుంటున్నాము అని తెలిపింది. మన దేశాన్ని రక్షించడానికి విప్లవాత్మక ఆలోచనలు అయిన పర్యావరణ అనుకూలమైన ప్రత్యామ్నాయాలను ఎంచుకోవడానికి ప్రజలు ప్రేరేపితులవ్వాలని కోరింది.అయితే ఇంతలోనే ఇదిగో ఇలా సోషల్ మీడియాల్లో చెలరేగిపోయింది. ఎప్పటికప్పుడు నిత్య నూతనంగా తనని తాను ఆవిష్కరించుకునే ఈ బ్యూటీ నెవ్వర్ బిఫోర్ లుక్ తో చెలరేగిపోయింది. భూమి టూమచ్ హాట్ అంటూ ఈ ఫోటోలకు అంతర్జాలంలో కామెంట్లు పడిపోతున్నాయ్.ఖరీదైన విలాసాల భవంతిలో సరాగాలు ప్రదర్శిస్తున్న ఈ హాట్ గాళ్ ని యూత్ అంత తేలిగ్గా మర్చిపోవడం కష్టమే. వైట్ అండ్ పింక్ మిక్స్ డ్ కలర్ శారీలో అలా పవిట జారవేసినట్టుగా ఏమిటో ఈ కవ్వింత? భూమి దెబ్బకు కుర్రకారు షేక్ అయిపోతున్నారు. కాస్మో పొలిటన్ కవర్ పేజీపై ఇదివరకూ చెలరేగిపోయిన అమ్మడు ఇప్పుడు ఈ కొత్త లుక్ లో అదరగొడుతోంది. శుభ్ మంగల్ జాదా సావధాన్ లో ప్రత్యేక అప్పియరెన్స్ ఇచ్చిన భూమి భూత్ -1 ది హాంటెడ్ షిప్ చిత్రం లో నటిస్తోంది. డాలీ కిట్టీ ఔర్ వో ఛమకటే సితారే సినిమాలోనూ ఈ అమ్మడు నటిస్తోంది.



# అద్దం ముందు శ్రీరెడ్డి టాప్ లెస్ సెల్ఫీ..

టాప్ లెస్‌లో దర్శనం ఇచ్చి షాకిచ్చింది వివాదాస్పద నటి శ్రీరెడ్డి.. విరివిగా అందాలను ఆరబోతూ.. ఆపై దారబోస్తూ తన ఆరు మిలియన్ల మంది ఫాలోవర్స్‌కి నయనానందం కలిగించే శ్రీరెడ్డి ఈసారి ఇంకాస్త డోస్ పెంచింది.తన హాట్ హాట్ అందాలతో 6 మిలియన్ల మంది పాలోవర్స్‌ని రాబట్టిన శ్రీరెడ్డి.. తన ఫాలోవర్స్‌కి ఎంత చూపించినా తక్కువే అన్నట్టుగా అందాల ఆరబోతకు క్రియేటివిటీని జోడిస్తోంది. భారీ అందాలతో తన ఫాలోవర్స్‌కి నయనానందం కలిగించడమే పనిగా పెట్టుకుని హాట్ హాట్ ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసే శ్రీరెడ్డి.. ఈసారి ఇంకాస్త డోస్ పెంచింది.ఒంపు సొంపుల వయ్యారాలతో అద్దం ముందు నిలబడి.. ఇంచు ఇంచులు చూపిస్తూ కైపెక్కించే పోజులను షేర్ చేసే శ్రీరెడ్డి.. ఈసారి నగ్న అవతారం ఎత్తింది. బ్రా మొత్తం తీసేసి బ్యాక్ లెస్‌తో షాకిచ్చింది. అద్దంలో ప్రతిబింబిస్తున్న తన దేహపు అందాన్ని సెల్ఫీలో బంధించి ఫేస్ బుక్‌లో తోసేసింది శ్రీరెడ్డి.ఇక మామూలుగా ఓ మోస్తరు హాట్ ఫొటోకే ఆమె ఫేస్ బుక్‌లో ఓ రేంజ్ కామెంట్స్ వస్తాయి. మరీ ఈ రేంజ్‌లో దారబోస్తే ఆమె ఫాలోవర్స్ ఊరుకుంటారా?? కామెంట్స్‌తో రెచ్చిపోతున్నారు. ఆమె అంద చందాలను వర్ణించే వాళ్లు కొందరైతే.. సభ్యసమాజానికి ఏం మెసేజ్ ఇద్దాం అనుకుంటున్నావ్ అంటూ ఓ రేంజ్‌లో విరుచుకుపడేవాళ్లు చాలామందే ఉన్నారు. ప్రస్తుతం శ్రీరెడ్డి వదిలిన ఈ బ్యాక్ లెస్ హాట్ ఫొటోపై దాదాపు 3 వేలు కామెంట్లు రాగా.. 25 వేలకు పైగా లైక్స్ వచ్చాయి.

# స్టార్ హీరోయిన్ పాత సినిమాకు ఓటీటీతో మోక్షం



ఓటీటీ రాకతో చిన్న సినిమాలకు మరియు మంచి కంటెంట్ మేకర్స్ కు లాభదాయకంగా మారింది. ఇక పాత సినిమాలకు ఏవో కారణాల వల్ల విడుదల కాకుండా ఉన్న సినిమాలకు సెన్సార్ రాని సినిమాలకు ఇప్పుడు క్లియరెన్స్ వస్తుంది. ఈ లాక్ డౌన్ టైంలో ఎన్నో పాత సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చేశాయి. ఇప్పుడు మరికొన్ని సినిమాలు కూడా రాబోతున్నాయి. తమిళంలో రూపొందిన త్రిష మూవీ 'సతురంగ వెట్టై 2' సినిమా ఇప్పుడు విడుదలకు రెడీ అవుతోది.అరవింద్ స్వామి కీలక పాత్రలో నటించిన ఈ సినిమా ఆర్థిక సమస్యల కారణంగానో లేదా మరే కారణంగానో విడుదలకు నోచుకోవడం లేదు. ఈ సినిమాను అరవింద్ స్వామి విడుదల కాకుండా అడ్డుకుంటున్నాడు అంటూ కూడా ఆమద్య తమిళ మీడియాలో కథనాలు వచ్చాయి. ఇక సినిమా ఎప్పటికి ల్యాబ్ కే పరిమితం అవ్వాల్సిందే అనుకున్నారు. కాని ఓటీటీలో ఈ సినిమాను విడుదల చేసేందుకు నిర్మాతలు రెడీ అవుతున్నారట. ఇప్పటికే ఓటీటీ కి అమ్మేయడం కూడా జరిగి పోయిందట.అమెజాన్ ప్రైమ్ వీడియోలో వచ్చే నెలలో ఈ సినిమాను స్ట్రీమింగ్ చేయబోతున్నారట. సినిమా ప్రమోషన్ కు అరవింద్ స్వామి హాజరు అవ్వక పోవచ్చు అంటున్నారు. అయితే త్రిష అభిమానులు మాత్రం ఈ సినిమాకు భారీ పబ్లిసిటీ కల్పించేందుకు రెడీ అవుతున్నారు. అరవింద్ స్వామి ఈ సినిమాలో నటించినప్పటికి మెజార్టీ రోల్ త్రిషదే అన్నట్లుగా ప్రచారం జరుగుతోంది. కనుక ఈ సినిమా ఈ సమయంలో త్రిషకు చాలా కీలకం అంటున్నారు. అందుకే ఆమె కూడా సినిమా విడుదల కోసం వెయిట్ చేస్తుందట.

# 'జెర్సీ' తమిళ్ రీమేక్‌లో త్రిష



నేచురల్ స్టార్ నాని - శ్రద్ధా శ్రీనాథ్ హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం "జెర్సీ". క్రికెటర్ నేపథ్యంలో సాగే ఎమోషనల్ కథతో తెరకెక్కిన ఈ చిత్రానికి గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించారు. సితారా ఎంటెర్టైన్మెంట్స్ బ్యానర్ పై సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మించారు. గతేడాది సమ్మర్ లో విడుదలైన 'జెర్సీ' మంచి విజయాన్ని అందుకుంది. నాని - శ్రద్ధా శ్రీనాథ్ తమ నటనతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నారు. 'జెర్సీ' చిత్రం టొరంటో అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్ కి సెలెక్ట్ అయిన సంగతి తెలిసిందే. అయితే కంటెంట్ బాగుంటే ఏ ఇండస్ట్రీలోనైనా మంచి ఆదరణ లభిస్తుందని భావించి ఈ చిత్రాన్ని తమిళ్ హిందీ భాషల్లో రీమేక్ చేయడానికి ముందుకొచ్చారు.కాగా బాలీవుడ్ లో స్టార్ హీరో షాహిద్ కపూర్ తో 'జెర్సీ' చిత్రాన్ని రీమేక్ చేస్తున్నారు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని అల్లు అరవింద్ - దిల్ రాజు - సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. ఇక తమిళ్ 'జెర్సీ' మూవీలో యంగ్ హీరో విష్ణు విశాల్ ప్రధాన పాత్రలో నటిస్తున్నాడు. అయితే విష్ణు విశాల్ కు జోడి ఎవరనే దానిపై రకరకాల వార్తలు వచ్చాయి. తెలుగు 'జెర్సీ'లో నటించిన శ్రద్ధా శ్రీనాథ్ ఇందులో కూడా నటించబోతుందని అనుకున్నారు. ఆ తర్వాత అమలా పాల్ మరోసారి విష్ణుతో జత కట్టబోతోందని న్యూస్ వచ్చింది. ఇప్పుడు లేటెస్టుగా స్టార్ హీరోయిన్ త్రిష ఈ రీమేక్ లో నటిస్తోందని కోలీవుడ్ మీడియా కోడై కూస్తోంది. త్రిష ప్రస్తుతం 'పారపాధమ్ విలయట్టు' 'గర్జనాని' 'పొన్నియన్ సెల్వన్' 'రాంగీ' 'షుగర్' 'రామ్' చిత్రాల్లో నటిస్తోంది. ఈ క్రమంలో తమిళ్ 'జెర్సీ'లో కూడా హీరోయిన్ గా నటించనుందని తెలుస్తోంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో వెలువడే అవకాశం ఉంది.

# తిరుపతి, గుంటూరు, కడప, కర్నూలు, నెల్లూరు వార్తలు



సిహెచ్ నాగపురం అంగన్వాడీ సెంటర్ "అంగన్వాడీ పిలుస్తోంది" కార్యక్రమం 3౦ సం పిల్లలని అంగన్వాడీలో చేరిపించటానికి వైసీపీ నాయకులు యలమంచిలి రఘురాం అంగన్వాడీ కార్యకర్త, ఆయాలి, సచివాలయం సెక్రటరీ మహిళా సంరక్షణ, వాలంటీరీలు, లబ్దిదారులు, పిల్లలు, మహిళలు పాల్గొన్నారు.

– వార్తావళి, సిహెచ్ నాగాపురం



సిహెచ్ నాగపురం గ్రామంలో ఈరోజు మరిడి తల్లీ అమ్మ వారు పండగ నిర్వహించడం జరిగింది. గ్రామంలో ప్రజలు మహిళలు సామజిక దూరం పాటిస్తు పండుగ జరుపుకోవడం జరిగింది.

– వార్తావళి, సిహెచ్ నాగాపురం

## పోలవరం మట్టి అక్రమ తరలింపు

**పట్టించుకోని రెవిన్యూ, మైనింగ్, పోలవరం కాలువ అధికారులు**

**కిర్లంపూడి, వార్తావళి, ఆగస్ట్ 27:** తూర్పు గోదావరి జిల్లా కిర్లంపూడి మండలం బూరుగు పూడి గ్రామానికి ఆ ను కొ నీవున్న పోలవరం కాలువ ద్వారా వచ్చిన మట్టి, గ్రావెల్ కొంతమంది అనధికారంగా జెసిబిల సాయంతో గ్రామాల్లోని కొంతమంది వ్యక్తులు ట్రాక్టర్ల ద్వారా తరలించి అమ్మకాలు సాగిస్తున్నారు. రాత్రి ,పగలు అనే తేడా లేకుండా జాతీయ రహదారి మీదుగా గ్రావెల్ లోడుతో ట్రాక్టర్ లు తిరుగుతున్న రెవిన్యూ పోలవరం మైనింగ్ శాఖ అధికారులు ఏమి పట్టించుకోకపోవడం తో వీరి అక్రమ దందాకు అడ్డూ అదుపూ లేకుండా పోయింది పలుసార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన తూతూమంత్రంగా చర్యలు చేపడుతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమంగా గ్రావెల్ మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లు, జెసిబిను సీజ్ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## అర్హులందరికీ రుణమాఫీ

**మాకవరపాలెం, వార్తావళి, ఆగస్ట్ 27:** వైయస్సార్ ఆసరా పథకానికి నియోజ కవర్గంలో 52,732 మందిని అర్హులుగా గుర్తించినట్లు వెలుగు ఏరియా కోఆర్డినేటర్ శివప్రసాద్ తెలిపారు. లబ్ధిదారుల జాబితాలను అన్ని సచివాలయాల్లో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఏప్రిల్ 11లోపు రుణాలు పొందిన డ్వాక్రా సభ్యులకు విడతల వారీగా ప్రభుత్వం నగదును వారి వ్యక్తిగత ఖాతాల్లో జమ చేస్తుందన్నారు. నర్సీపట్నం, మాకవరపాలెం, నాతవరం, గొలుగొండ మండలాల్లో 3935 సంఘాల్లోని 52,732 మంది సభ్యులకు రూ.124.7 కోట్ల రుణాల మాఫీ నగదును ప్రభు త్వం నాలుగు విడతల వారీగా జమ చేయనున్నట్లు ఆయన చెప్పారు.

## గండేపల్లి తహసిల్దార్‌గా సరస్వతి



**గండేపల్లి, వార్తావళి, ఆగస్ట్ 27:** గండేపల్లి మండల తహసిల్దార్‌గా వై సరస్వతి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం పని చేస్తున్న తహసిల్దార్ జి.చిన్నారావు జగ్గంపేట కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో ఆమె బాధ్యతలు స్వీకరించారు. రాజమండ్రి అర్బన్ లో ఎమ్.ఎస్.ఒ గా పనిచేస్తూ ప్రమోషన్ పై గండేపల్లి తహసిల్దార్ గా బదిలీ పై వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని 13 రెవెన్యూ గ్రామాలలోని రెవెన్యూ పరంగా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు సకాలంలో అందే విధంగా, ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ శాఖాపరంగా ఎటువంటి సమస్యలు లేకుండా చేస్తామన్నారు. తమ శాఖ లో క్రింది స్థాయి ఉద్యోగుల తో సైతం సక్రమంగా పని చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు .ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ సరస్వతి కి డిప్యూటీ తహసిల్దార్ సరిత, ఆర్ ఐ నాగేశ్వరరావులు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో వి.ఆర్.ఒ లు,వి.ఆర్.ఎ లు,రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచితంగా మొక్కలు పంపిణీ

**మాకవరపాలెం, వార్తావళి, ఆగస్ట్ 27:** జగనన్న పచ్చతోరణం పథకంలో వివిధ రకాల మొక్కలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని సోషల్ ఫారెస్ట్ అధికారి భారతి తెలిపారు. గురువారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ తామరం, రాచపల్లి, జంగాలపల్లి, బిఎస్‌పేట గ్రామాల్లో నర్సరీల్లో మొక్కలను పెంచామన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో రైతులు తమ నర్సరీల్లో ఉన్న మొక్కలను ఉచితంగా తీసుకువెళ్లవచ్చునన్నారు. సరుగుడుతో పాటు వివిధ రకాల పండ్లు, పూలజాతికి చెందిన మొక్కలు ఉన్నాయన్నారు. పాసు పుస్తకం, ఆధార్ కార్డు జెరాక్స్‌లను తీసుకువచ్చి వన సేవక్‌లకు అందజేస్తే మొక్కలను ఉచితంగా అందజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఇళ్ల స్థలాల సేకరణ వేగవంతం

**నర్సీపట్నం, వార్తావళి, ఆగస్ట్ 27:** సబ్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య నర్సీపట్నం మున్సిపాలిటీతో పాటు గబ్బాడలో ఇళ్ల పట్టాల నిమిత్తం సేకరించిన స్థలాలను పరిశీలించారు. తహశీల్దార్ ఎంఎ.శ్రీనివాస్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ స్థలాల సేకరణ పూర్తి చేయాలని ఆమె సూచించారు.

## మహా ప్రస్థానం.. అంతా ఉచితమే

**రాజమహేంద్రవరం, వార్తావళి, ఆగస్ట్ 27:** మృతి చెందిన వారి పార్థివ దేహాలను ఉచితంగా స్మశాన వాటికకు తరలించేందుకు ఏర్పాటు చేసినదే మహా ప్రస్థానమని (వాహనం) రాజ మహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పార్థివ దేహాలను మహా ప్రస్థానం ద్వారా తరలిం చేందుకు ఒక్క పైసా కూడా చెల్లిం చాల్సిన అవసరం లేదని సూచించారు. అయితే మధ్యలో కొంతమంది దళారులు ఈ మహా ప్రస్థానాన్ని వ్యాపారంగా మార్చేశారని, అటువంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. కేవలం స్మశానవాటికలో అయ్యే ఖర్చులు మాత్రమే భరించాల్సి ఉం టుందని, అయితే మధ్యలో ఉన్న కొంత మంది దళారులు పార్థివ దేహాలను మహా ప్రస్థానం ద్వారా తరలించేందుకు అధిక మొత్తంలో డబ్బు లు వసూలు చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిం దని తెలిపారు. దళారులకు ఒక్క పైసా కూడా చెల్లించకుండా ఉచితంగానే మహా ప్రస్థానాన్ని సద్వినియోగించుకోవాలని సూచించారు. ఈ నేపథ్యంలో... ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా... దళారులు మధ్యలో దూరి డబ్బులు వసూలు చేసిన వారి వివరాలను తమ పీఎలు ప్రసాద్ ( 9989267279 ), నాయుడు ( 9395188666 ) నెంబర్లను సంప్రదించి సమాచారం ఇవ్వాలని కోరారు.

## నష్టపోయిన ప్రతి ఇంటికి పరిహారం అందించాలి

**రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ అనుపమ అంజలి**

**ఆలమూరు, వార్తావళి, ఆగస్ట్ 27:** ఆలమూరు మండలం బడుగువాని లంక గ్రామంలో వరద ప్రభావిత ప్రాంతాలను ఈ ఏడాది గోదావరికి అనూహ్యరీతిలో వచ్చిన వరదలకు నష్టపోయిన ప్రతి ఇంటికి పరిహారం అందిస్తామని రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ అనుపమ అంజలి అన్నారు. బడుగువానిలంక గ్రామంలో వరద ప్రభావిత ప్రాంతాలను ఆమె పరిశీలించారు. వరదలలో ములిగిన ఇళ్లను చరవాణిలలో తలకించారు. వరదలలో మునిగి నష్టం సంభవించిన ప్రతి ఇంటికి ఛాయాచిత్రం (ఫోటో) గ్రామ వాలంటీర్లు పరిధిలో ఉన్న50 కుటుంభంలో ఫోటోలు తీయించాలని పంచాయితీ, రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం వరద ముంపుకు గురైన దుర్గమ్మ కాలనీలో కాలినడకన వెళ్లి గృహాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అలాగే పంట నష్టాలను కూడా లెక్కించనున్నట్లు వెల్లడించారు. అనంతరం మండల కేంద్రమైన ఆలమూరులో మోడల్ కాలనీగా రూపుదిద్దుకుంటున్న ఎర్రకోలనీ ప్రభుత్వ లేఅవుట్ను వారు పరిశీలించారు. సబ్ కలెక్టర్ వెంట ఇన్చార్జి ఎంపిడివో మండల ప్రజా పరిషత్తు ఏవో టీవీ



సురేందర్ రెడ్డి, ఆర్ఐ జానకి రాఘవ, డిప్యూటీ తహశీల్దార్ పరిమళ, పంచాయతీ కార్యదర్శి ఆర్ సత్యనారాయణ, ఆర్ డబ్ల్యూఎస్ ఎఇ పోచమ్మ, హార్టికల్చర్ హెచ్ఓ డి సుధీర్ కుమార్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ వెంకటలక్ష్మి,సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, స్థానిక నాయకులు యెరుబండి నరసింహమూర్తి, దూలం సత్తిబాబు, కఠారి గంగరాజు, వీర రాజు, దూలం లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## ఏడాదిలోనే వైకాపా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చింది

**భీమునిపట్నం, వార్తావళి, ఆగస్ట్ 27:** స్థానిక అవంతి క్యాంపు కార్యాలయంలో వైసీపీ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైకాపా సీనియర్ నాయకులు ఎస్. కరుణాకర్ రెటడ్డి మాట్లాడుతూ వైఎస్సీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఒక సంవత్సరం తిరగక ముందే 90 శాతం పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. ఏడాది కాలంలో మంత్రి జగన్ మోహన్ రెడ్డి చేసినట్లు ఏ ప్రభుత్వం చ్ఛేయలేదని అన్నారు. పార్టీలకు అతీతంగా నవరత్న పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయటం జరిగిందని,ఆ యొక్క పథకాలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలలో జమ చేసారని చెప్పారు. ఈ పథకాలు అందజేస్తే టీడీపీ అధ్యక్షుడు గంటా నూకరాజుకి కనిపించటం లేదా అని ప్రశ్నించారు?ఈ పథకాలు మీ బందువులకు అంది ఉంటాయి, మీరు గాని బహిరంగ సభకు వస్తే వారం రోజులలో తిరగక ముందే నిరూపిస్తామని సవాలు విసిరారు. వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గుపిల్లి ప్రసాద్ మాట్లాడుతూ గత భీమిలి నియోజకవర్గం టీడీపీ ప్రతిపక్ష నాయకులూ గత ప్రభుత్వ హయాంలో 5 సంవత్సరాల కాలంలో భీమిలి తగరపువలస లో ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసారో గుర్తు తెచ్చుకోండనీ తెలిపారు.ఈ సంవత్సర కాలంలో మా ముఖ్యమంత్రి వైఎస్.యస్.జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం స్థానిక ఎం.ఎల్.ఏ అవంతి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో టీడీపీ 5 సంవత్సరం లలో చేసిన అభివృద్ధి ప నులను ఒక సంవత్సర కాలంలో చేసి చూపించారనీ తెలిపారు.ఎటువంటి చర్చకైనా మా వైసీపీ ప్రభుత్వం తరపున మేము వస్తాం మీరు కూడా దమ్ముంటే చర్చకు రావాలని సవాలు విసిరారు. గంట నూకరాజు ప్రతిరోజు వైసీపీ ప్రభుత్వాన్ని విమర్శించటమే తప్ప వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు కనిపించటం లేదా అని ప్రశ్నించారు. మొన్న జరిగిన టీడీపీ కోర్ కమిటీ సమావేశంలో టీడీపీ నాయకులూ మండల ప్రజాపరిషత్ కార్యాలయం ను ఎవరికీ చెప్పకుండా కూల్చి వేశారని ఆరోపణలు చేసారు. ఆ భవనం శిధిల అవస్థలో ఉంది కాబట్టి తొలగొంచారని దానిని కూడా రాజకీయం చేయటం ఎంత వరకు సభవుని ప్రశ్నించారు. ఇదివరకు భీమిలి లో ఉన్న పురాతన డచ్ కట్టడాలను తొలగించినప్పుడు మీరు ఏమి చేసారు? అప్పుడు మీకు గుర్తుకు రాలేదా?? అదే స్థానం లో అప్పటి మంత్రి గంట శ్రీనివాస రావు భవనం నిర్మించినప్పుడు మీరు నిద్ర పోయారా?? అని ప్రశ్నించారు. ప్రధాన కార్యదర్శి అల్లిపిల్లి నర్సింగ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గంట నూకరాజు మత్స్యకార నాయకుడిగా ఉండి మత్స్యకారుల తాటా తీస్తా అన్న మీ నాయకుడు చంద్ర బాబు నాయుడు అన్న మాటలు మీకు వినపడలేదా?? కనిపించ లేదా?? అని ప్రశ్నించారు.. మత్స్యకారుల అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది ఒక్క జగన్ మోహన్ రెడ్డీ గారే అని అన్నారు.. ఈ రోజు మత్స్యకారుల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని మత్స్యకారులు ఇతర రాష్ట్రాలకు వలసలు పోకుండా ఉండడానికి జిల్లాకొక ఫిషింగ్ జెట్టి నిర్మించి వారికి ఎంతగానో సహాయ సహకారాలు అందిస్తున్న విషయం నీకు తెలియటం లేదా?? మత్స్యకారులకు డీజిల్ సబ్సిడీ పెంచిన విషయం, వేట నిషేధ సమయం లో రూ.10 వేలు చేసిన సంగతి మర్చి పోయి మాట్లాడుతున్నారా ఇది అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు.. అక్రమాని చిన్న బాబు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలు గా చిట్టివలస స్మశాన వాటిక అభివృద్ధికి గత ప్రభుత్వంలో మంజూరు అయిన సొమ్ము ఎంత ఖర్చుపెట్టారు, ఎంత అభివృద్ధి చేశారు చూపించండి దీనిపై చర్చకు వస్తా అని సవాలు విసిరారు.. ఈ కార్యక్రమంలో వాసుపల్లి కొండబాబు, కదిరి ఎల్లాజీ,జీవి రమణ, కొండ్రు రామ సూరప్పడు, గుండాసు మధు, జీరో శ్రీనివాస రెడ్డి, గౌరీ నాయుడు, బాకీ వెంకట రమణ రెడ్డి, పందిరి విజయ్, కసరపు ఎల్లాజీ, టాగూర్, తమ్మినా అశోక్, చంద్ర మౌళి, చింతగుంట శివ, వి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.


## సమాజ సేవే జనసేన పార్టీ లక్ష్యం..

- **పవన్ కల్యాణ్ జన్మదిన వారోత్సవాలు ప్రారంభం**
- **కందుల చేతులమీదుగా వెంటిలేటర్ కిట్లు అందజేత**

**రాజమహేంద్రవరం, వార్తావళి, ఆగస్ట్ 27:** రాష్ట్రంలో సమాజ సేవే లక్ష్యంగా జనసేన పార్టీ కార్యకలాపాలు కొనసాగిస్తోందని మాజీ ఎమ్మెల్సీ, జనసేన రాష్ట్ర ప్రధాన అధికారప్రతినిధి, రాజమహేం ద్రవరం పార్లమెంట్, రూరల్ ఇన్‌చార్జ్ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ వెల్లడించారు. కరోనా కష్టకాలంలో పేదలను ఆదుకోవడానికి జనసేన పార్టీ వ్యవస్థాపకులు పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు విస్తృ తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల్లో పవన్‌కళ్యాణ్ జన్మ దినోత్సవ వారోత్సవాలను గురువారం నుంచి ప్రారంభిస్తున్నట్టు తెలి పారు. దీనిలో భాగంగా రాజమహేంద్రవరం జిల్లా ప్రభుత్వాసుపత్రికి ఆరు నార్మల్ వెంటిలేటర్ కిట్లను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సోమసుందరానికి మాజీ ఎమ్మెల్సీ కందుల దుర్గేష్ అం దచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమ యంలో పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు అన్ని నియోజకవర్గాల్లోనూ పార్టీ నాయకులు, కార్యకర్తలు సామాజిక సేవా కార్యక్రమాలు చేప ట్టారన్నారు. కరోనా రోగులకు మెరుగైన వైద్యసేవ లందించేందుకు వీలుగా ఈ వెంటిలేటర్ కిట్లను సమకూర్చడం జరిగిందని వివరించారు. సమాజంలో ప్రజల



సంక్షేమమే లక్ష్యంగా జనసేన పార్టీ పనిచేస్తుందన్నారు. వారికి ఎటువంటి ఆపద వచ్చినా ఆదుకోవడానికి జనసేన పార్టీ ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. ఈ వారోత్సవాల సందర్భంగా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి పేద ప్రజలకు జనసేన అండగా నిలబడుతుందన్నారు. కార్యక్రమంలో రాజమండ్రి సిటీ ఇన్‌చార్జ్ అత్తి సత్యనారాయణ, అనపర్తి జనసేన ఇన్‌చార్జ్ మాదిరెడ్డి శ్రీనివాస్, రాష్ట్ర చిరంజీవి యువత ప్రధాన కార్యదర్శి ఏడిద బాబీ, పార్టీ నాయకులు అనిశెట్టి స్వామి, జయచంద్ర, నాళం వరప్రసాద్, దొడ్డి జానీ, విజ్జన శివ, జెట్టి చర్, శ్రీనివాస్ లక్కి, చార్ధవాబ్, సిహెచ్ రాజ్‌కుమార్, జనసైనికులు పాల్గొన్నారు.



## కసాపురం నెట్టి కంటి ఆంజనేయస్వామి ఆలయం

రాష్ట్రంలో ఉన్న ఆంజనేయస్వామి భక్తులకు సుపరిచితమైన పేరు శ్రీ నెట్టి కంటి ఆంజనేయస్వామి దేవాలయం. ఈ ఆంజనేయస్వామి ఆలయం, అనంతపురం జిల్లాలోని గుంతకల్ పట్టణంలో గల కసాపురం అనే గ్రామంలో ఉన్నది. ఈ ఆంజనేయస్వామిని దర్శించుకోవడానికి తెలుగు రాష్ట్ర ప్రజలే కాదు, పక్క రాష్ట్రమైన కర్నాటక నుండి కూడా అధిక సంఖ్యలో వస్తుంటారు. ఈ ఆలయం మన రాష్ట్రంలో ఉన్న హనుమాన్ ఆలయాలన్నింటిలోకి అతి పెద్దది... భక్తులు మొదట నెట్టి కంటి ఆంజనేయస్వామి వారిని దర్శించుకొన్న తర్వాత, ఆలయానికి దగ్గరలోని గుట్టపై వెలిసిన బాల ఆంజనేయస్వామిని దర్శించుకోవడం ఆనవాయితీ. ప్రధాన ఆలయం నుండి కొద్ది దూరంలో ఒక గుట్టపై ఉన్న కాశీ విశ్వేశ్వర ఆలయాన్ని కూడా భక్తులు దర్శిస్తారు. ఇంకా కసాపురం నుండి తిరుగు ప్రయాణంలో గుంతకల్ వెళ్లే మార్గంలో శనీశ్వరుని ఆలయం మరియు అయ్యప్ప స్వామి ఆలయం కూడా గమనించవచ్చు. మీకు సమయం కుదిరితే 14 కిలోమీటర్ల దూరంలోని చిప్పగిరి లో గల శ్రీ భోగేశ్వర స్వామి వారి ఆలయం కూడా దర్శించండి.

**ఆలయ చరిత్ర**

ఆలయ చరిత్ర చదవటానికి పెద్దగా ఉంటుంది కానీ మీకు అర్థమయ్యే రీతిలో విడమర్చి చిన్నగా చెబుతాను. అనగనగా విజయనగర సామ్రాజ్య కాలం. క్రీ.శ.1521 లో శ్రీ వ్యాసరాయలవారు తుంగభద్ర నది ఒడ్డున ధ్యానం చేసేవాడు. వ్యాసరాయలవారు గొప్ప చిత్రకారుడు. ప్రతిరోజు తాను ధరించే గంధంతో ఎదురుగా ఉన్న ఒక రాయి మీద శ్రీ ఆంజనేయ స్వామి రూపం చిత్రించేవాడు. అలా చిత్రించిన ప్రతిసారి హనుమంతుడు నిజరూపం ధరించి అక్కడి నుంచి వెళ్ళిపోయేవాడటఇది గమనించిన వ్యాస రాయలవారు హనుమంతుని శక్తిని వేరొకచోటికి వెళ్ళనీయకుండా, స్వామివారి ద్వాదశ నామాల బీజాక్షరాలతో ఒక యంత్రం తయారు చేసి, దానిలో శ్రీ ఆంజనేయ స్వామి వారి నిజరూపాన్ని చిత్రించారట. దాంతో స్వామి ఆ యంత్రంలో బంధింపబడి అందులో ఉండిపోయారట.ఇప్పటి కర్నూలు జిల్లాలో ఉన్న చిప్పగిరి మండలంలో ఉన్న శ్రీ భోగేశ్వరి స్వామి వారి ఆలయంలో ఒకరోజు వ్యాసరాయల వారు నిద్రిస్తుండగా ఆంజనేయస్వామి కలలో వచ్చి" నేను ఫలానా ప్రాంతంలో ఉన్నాను, నాకు గుడి కట్టించు" అని చెప్పాడట. ఆ ప్రాంతం ఎక్కడుందో ఉపదేశించమని వ్యాస రాయల వారు కోరగా స్వామి వారు ఈ విధంగా అనుగ్రహించాడు. ఏమనగా – " దక్షిణం వైపున వెళితే ఒక ఎండిన ఒక వేప చెట్టు కనిపిస్తుందని, దానికి దగ్గరగా వెళితే అది చిగురిస్తుందని, అక్కడ భూమిలో తాను ఉంటాను" అని చెప్పారట. మరునాడు ఉదయాన్నే లేచి దక్షిణం వైపు ప్రయాణంగావించి చివరకు ఆ ఎండిన వేప చెట్టును కనుగొంటాడు వ్యాస రాయలు. రాయల వారు ఆ చెట్టు వద్దకు చేరుకోగానే, ఆ చెట్టు కాస్త ఆకుపచ్చగా చిగురిస్తుంది. ఆశ్చర్యచకితుడైన వ్యాసరాయల వారు వెంటనే అక్కడ భూమిని తవ్విస్తాడు. తవ్వకాల్లో ఒంటి కన్ను గల ఆంజనేయస్వామి వారి విగ్రహం కనిపిస్తుంది. రాయలవారు ఆ విగ్రహాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రతిష్టించి, ఆలయాన్ని నిర్మిస్తాడు. నెట్టి కంటి అంటే ఒకే ఒక కన్నుగలవాడని అర్థం. స్వామికి కుడి కన్ను మాత్రమె ఉంటుంది. భక్తులకు ఈయనే "కల్పతరువు" మరియు "వరప్రదాత" కూడానూ. ప్రతిరోజు వేలాది మంది దర్శించుకునే ఈ ఆలయం భూత, ప్రేత, దుష్ట గ్రహపీడ నివారణ క్షేత్రంగా ఖ్యాతికెక్కింది. ఏటా నెట్టి కంటి ఆంజనేయస్వామి ఆలయంలో వేలాది మంది భక్తులు కాషాయ వస్త్రాలు ధరించి హనుమ దీక్షలు తీసుకుంటారు. హనుమద్ వ్రతానికి, పూజలకు కూడా ఈ ఆలయం ప్రసిద్ధి. ఇందులో బస చేయడానికి తగినన్ని సత్రాలు, కాటేజీలు అందుబాటులో ఉన్నాయి.

**భక్తుల నమ్మకం**

ప్రతి ఏడాది ఒక చర్మకారుడు ఏక భుక్తం ఉంటూ, బ్రహ్మచర్యాన్ని పాటిస్తూ ఆంజనేయ స్వామికి చెప్పుల జత తయారు చేసి సమర్పిస్తాడు. మర్నాడు వచ్చి చూస్తె అది అరిగిపోయినట్లు, చిరిగిపోయినట్లు కనిపించటం విశేషం. స్వామి ఆ చెప్పులు ధరించి రాత్రి పూట విహారానికి వెళ్ళి వస్తూంటాడని భక్తుల నమ్మకం. ప్రతి ఏటా వైశాఖ, శ్రావణ, కార్తీక, మాఘ మాసాలలో శనివారం నాడు అసంఖ్యాకంగా భక్తులు స్వామిని సందర్శించి తమ మనోభీష్టాలను నెరవేర్చుకుంటారు.

**కసాపురం ఎలా చేరుకోవాలి???**

ఇక్కడికి ఎలా చేరుకోవాలి అనేది తెలుసుకుందాం. ముందుగా విమాన మార్గం విషయాని వస్తే, కసాపురానికి 60 కి. మీ. దూరంలో ఉన్న బళ్లారి లోని విమానాశ్రయం సమీప విమానాశ్రయంగా ఉన్నది. అక్కడ దిగి ప్రభుత్వ బస్సుల్లో లేదా రైలు మార్గంలో ప్రయాణించి చేరుకోవచ్చు.

ఒకవేళ మీరు డబ్బు కొంచెం ఖర్చు అయినా పరవాలేదు అనుకుంటే విమానాశ్రయం నుంచి క్యాబ్ లేదా ప్రైవేట్ వాహనాలను అద్దెకు తీసుకొని కసాపురం చేరుకోవచ్చు.

ఒకవేళ రైలు మార్గంలో వచ్చే వారు కసాపురానికి సమీపంలో ఉన్న గుంతకల్ రైల్వే జంక్షన్‌లో దిగి ప్రభుత్వ బస్సుల్లో గానీ, షేర్ ఆటో లో గానీ ఎక్కి చేరుకోవచ్చు. ఈ రైల్వే స్టేషన్ దేశంలోని అన్ని పెద్ద నగరాలతో, పట్టణాలతో అనుసంధానించబడి ఉంది. కనుక రైలు మార్గం ఉత్తమమైనదిగా నా అభిప్రాయం. చివరగా రోడ్డు మార్గం విషయానికి వస్తే... గుంతకల్ నుండి ప్రభుత్వ ఆర్డినరీ బస్సుల్లో (పల్లె వెలుగు బస్సులు) ప్రయాణించి చేరుకోవచ్చు. ఒకవేళ మీకు బస్సు తప్పిపోతే గుంతకల్ పాత బస్ స్టాండ్ నుండి ప్రతి 5 నిమిషాలకు ఒక ఆటో ఉంటుంది. కనుక 4 కిలోమీటర్ల దూరంలో ఉన్న నెట్టి కంటి ఆంజనేయస్వామి ఆలయాన్ని ప్రశాంతంగా దర్శించుకోవచ్చు.

# విశాఖ రూరల్

## పేదలకు అన్న సమారాధన




**అనకాపల్లి, వార్తావళి, ఆగస్ట్ 27:** కీర్తిశేషులు గుత్తా ప్రభాకర్ చౌదరి పెద్దకర్మ సందర్భంగా కశింకోట మండలం బయ్యవరం ప్రమీల గార్డెన్లో వారి కుటుంబ సభ్యులు పూజా కార్యక్రమం నిర్వహించి అన్న సమారాధన కార్యక్రమాన్ని 600 మంది పేదలకు తెలుగుదేశం పార్టీ విశాఖ రూరల్ జిల్లా అధికార ప్రతినిధి శ్రీ బొలిశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదగా చిన్న 4 రోడ్ జంక్షన్ లో ప్రారంభించారు అలాగే పట్టణంలో పూడిమడక రోడ్డు పోలమాంబ గుడి దగ్గర సురే సతీష్ నర్సింహులపేట లో ఆకుల నానాజీ కాండ్రేగుల సత్యనారాయణ ప్రారంభించారు విజయరామరాజుపేట ఆళ్ల రామచంద్ర రావు పోలవరపు త్రినాధ అండిబోయిన శేషు దాడి జగన్ పిట్ట రాజు అన్నసమారాధన కార్యక్రమం లో పాల్గొని పేదలకు పంపిణీ చేశారు భీముని గుమ్మం జంక్షన్ లో అనకాపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ దళిత నాయకుడు శ్రీ సబ్బవరపు గణేష్ పవన్ మహిళా సమైక్య అధ్యక్షురాలు కాయల ప్రసన్నలక్ష్మి ఆధ్వర్యంలో పేదలకు భోజనాన్ని పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం గణపతి సోమయాదుల ఈశ్వరరావు పరమేశ్వరి పార్క్ దగ్గర ఎన్టీఆర్ విగ్రహం వద్ద పట్టణ బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షులు పొలిమేర నాయుడు దూలం రాంప్రసాద్ ఆధ్వర్యంలో అన్నసమారాధన జరిగింది రింగ్ రోడ్ జంక్షన్ లో మారిశెట్టి శంకర్రావు దొడ్డి జగదీశ్వర రావు ఆధ్వర్యంలో అన్న సమారాధన వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు.

## 60వ వార్డులో మంచినీటి బోరు ఏర్పాటు



**మల్కాపురం, వార్తావళి, ఆగస్ట్ 27:** 60 వార్డ్ శ్రీహరిపురం రజక వీధిలో ఎప్పట్నుంచో త్రాగు నీటికి ఇబ్బంది సమస్య మళ్ల విజయప్రసాద్ దృష్టిలో పెట్టి బోరు మంజూరు చేయించి గురువారం వార్డ్ వైసీపీ అభ్యర్థి పి.వి.సురేష్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ పొట్టిమూర్తి రజక కుటుంబాలతో కలసి పూజ చేశారు. 110 అడుగులలో మంచినీరు పడిందని, ఈ బోరును అందరూ చక్కగా వినియోగించుకోవాలన్నా రు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బుజ్జి, చిన్న శ్రీను, ఉమ, లక్ష్మీ, కుంచమ్మ, లక్ష్మీ పాల్గొన్నారు. అడిగిన వెంటనే మా కోర్కెను తీర్చిన మళ్ల కు, సురేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## మిర్యాలగూడ అత్యాచార దళిత మహిళకు సత్వర న్యాయం జరగాలి





**విశాఖపట్నం, వార్తావళి, ఆగస్ట్ 27:** మిర్యాలగూడకు చెందిన ఎస్టి బాలిక తన 16వ ఏటనుండి ఇప్పటికి 11 సంవత్సరాలుగా అక్రమ రవాణాకు గురవుతూ 139 మందికి పైగా పలుకుబడి కలిగిన వ్యక్తుల లైంగిక దాడికి గురైన మహిళకు సత్వర న్యాయం చేయాలని, దోషులను కఠినంగా శిక్షించాలని మహిళా సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. గురువారం విజెఎఫ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమా వేశంలో వారు మాట్లాడుతూ ఇంత సుధీర్ఘ కాలం ఆమెపై అత్యాచా రం చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని అన్నారు. జాతీయ మహిళా కమిషన్ సభ్యులచే విచారణ జరిపించాలని తద్వారా ఆమెకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని కోరారు.పోస్కో సైబర్ క్రైం కింద కేసు నమోదు చేయాలన్నారు.ఇందులో దోషులుగా ఉన్నా వారు సమాజంలో మంచి పలుకుబడి కలిగివారని,కేసును తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నాలు చేస్తారని,వీరి ప్రలోభాలకు లొంగకుండా నిక్షిప్తపాతంగా విచారణ జరపాలని డిమాండ్ చేశారు.బాధిత మహిళకు పటిష్టమైన రక్షణ కల్పించి ఆమెకు నాణ్యమైన వైద్యం అందించాలని, ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేశారు. మహిళలపై అత్యాచారాలు, అకృత్యాలు, అక్రమ రవాణా ఇంత పెద్ద ఎత్తున్న జరుగుతున్న అడుకోలేని పాలకుల వైఖరిని వీరు ఖండించారు. మహిళా చట్టలను సమర్థవంతంగా అమలు చేయా లని డిమాండ్ చేశారు. సమావేశంలో ప్రగతి శీల మహిళా సంఘం నాయకురాలు ఎం. లక్ష్మీ, ఎపి మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎ. విమల, చైతన్య మహిళా సంఘం నాయకురాలు డి.లలితా, పిఓడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు బాలనగమ్మ పాల్గొన్నారు.

## స్మార్ట్ సిటీ, మహా నగరాల భద్రతా కెమేరాలకు ఉత్తమ తోడ్పాటు

**విశాఖపట్నం, వార్తావళి, ఆగస్ట్ 27:** స్మార్ట్ సిటీ,మహా నగరాల్లో ఉపయోగించే భద్రతా కెమెరాలు అసాధారణ పనితీరును అందించేలా తగు తోడ్పాటును అందించటానికి వెస్టన్ డిజిటల్ ఎస్డీ కార్డ్ అన్ని విధాలా ఉపయుక్త మవుతుందని డేటా ఇన్ఫ్రా నిపుణులు ఖలీద్ అన్నారు. ఈడబ్ల్యూడి పర్పుల్ అల్ట్రా ఎండ్యూరన్స్ మైక్రో ఎస్డీ ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ ఎనేబుల్డ్ ఫోర్ కే వీడియో రిజల్యూషన్ కు బాగా సహాయ పడుతుందన్నారు. ఇది 96 లేయర్ త్రీ డి నాడ్ సాంకేతికత కలిగి ఉందని, దీంతో మంచి భద్రత కోసం వీడియో, అల్ట్రా ఓర్పు, అధిక పనితీరు, నిల్వ సాధ్యపడుతుందన్నారు.

## నాటుసారా స్థావరాలపై విస్తృత దాడులు



**అనకాపల్లి, వార్తావళి, ఆగస్ట్ 27:** అనకాపల్లి స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో వారి ఆధ్వర్యంలో బుధవారం అనకాపల్లి మండలం మాకవరం గ్రామం శివార్లలో నాటు సారా తయారు చేసే సుమారు నాలుగు వేల మూడు వందల లీటర్ల సారా బెల్లం పులుపును ధ్వంసం చేయడమైనది. సారా తయారు చేసే వారిని గుర్తించి త్వరలో అరెస్టు చేయడం జరుగుతుంది. ఎవరైనా సారా తయారు చేసిన, అమ్మినా, రవాణా చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రొహిబిషన్ చట్టం ప్రకారం జైలుకు పంపించి ఎనిమిది సంవత్సరాలు జైలు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అలాగే వారిపై బైండోవర్ లు నమోదు చేసి లక్ష రూపాయలు జరిమానా లేదా ఒక సంవత్సరం జైలు శిక్ష అనుభవించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఎవరైనా వరుసగా మూడుసార్లు నేరానికి పాల్పడితే పి.డి యాక్ట్ నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ దాడుల్లో సీఐ ఎల్. ఉపేంద్ర ,ఎస్సై శ్రీనివాస్, కానిస్టేబుల్లు నాయుడు బాబు, శ్రీను, విజయ్, మధు పాల్గొన్నారు.

## కల్వర్టుల ప్రమాదాలను అరికట్టండి



**అనకాపల్లి, వార్తావళి, ఆగస్ట్ 27:** అనకాపల్లి చింత వారి వీధిలో, స్థానిక ప్రజలు అభ్యర్థన మేరకు ,ప్రజా సంఘాల ప్రతినిధులు, సుమారు 80 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన రోడ్డులో నాణ్యతలేని కల్వర్టులు నిర్మించడం వలన ప్రజల పడుతున్న ఇబ్బందులు పడుతున్నారు.చింతా వారి వీధి రోడ్డు అభివృద్ధికి గాను, 80 లక్షలు రూపాయలు 2 సంవత్సరాల క్రితం ఖర్చుచేసి అవసరానికి మించిన నాణ్యత లేని పని చేసి ఉన్నారు. దీనివలన ప్రజలకి అక్కడ ఉన్న మురికి కాలువల వలన చాలా ఇబ్బంది ఏర్పడుతున్నది, ఈ సందర్భంగా వాటిని త్వరితగతిన పూర్తిగా పరిష్కారం చేసి, మిగిలిన పనులు పూర్తి చేయాలని కోరుతున్నాం అని, చిన్న నాలుగు రోడ్లు జంక్షన్ నుండి నాలుగు రోడ్లు జంక్షన్ కలుపుతూ జరిగిన ఈ పని ముందు భాగమున ఉన్నటువంటి కల్వర్టు పై కవర్ స్లాబ్ ఇనుప రాడ్లు పైకి తేలిపోయి రెండు స్లాబులు చితికిపోయి కాలవలో పడి పోయి ఉన్నవి. ఆ ప్రాంతం మలుపు తిరిగే సమయం లో అనేక మంది ఆ కాలంలో ప్రమాదాలకు గురవుతు న్నారు. దీనిపై అనేక పర్యాయములు జోనల్ కార్యాలయం ఇంజనీరింగ్ వ్యవస్థకు తెలియ పరిచిన తాత్కాలికంగా ప్రమాద సూచిక బోర్డు పెట్టరు తప్ప ఏమి చెయ్యలేదు దీనిపై నాయకులు గానీ చోటా నాయకులు గాని ,ప్రభుత్వ అధికారులు కు గాని కనిపించడం లేదా? అన్ని ప్రజా సంఘాల ప్రతినిధులు ధ్వజ మెత్తారు, యుద్ధ ప్రాతిపదికన ఈ పని పూర్తిచేయాలని ప్రమాదాల నుండి కాపాడాలని కోరుతున్నాం, అని ప్రజా సంఘాల ప్రతినిధులు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో నూకాంబిక దేవస్థానం మాజీ చైర్మన్ బొడ్డేడ అప్పారావు, ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ బొట్టా చిన్నియాదవ్, పట్టణ యాదవ సంక్షేమ సంఘం మాజీ ఉపాధ్యక్షుడు పల్లా సత్య అప్పారావు, స్థానిక నాయకులు గోవిందరావు, రమణ బాబు, అర్జున్ రావు, సూరిబాబు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లై కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరిచండి

### ఏఐటీయూసీ డిమాండ్




**చోడవరం, వార్తావళి, ఆగస్ట్ 27:** సివిల్ సప్లై కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏఐటీయూసీజిల్లాకార్యదర్శి కోన. లక్ష్మణ ప్రభు త్వాన్ని డిమాండ్ ఎఐటియుసి రాష్ట్ర సమితి పిలుపు మేరకు గురువారం మండలంలోని రేబాక గ్రామంలోఉన్న సివిల్ సప్లై స్టాక్ పాయింట్ వద్ద విధులను బహిష్కరించి ధర్నా నిర్వహించారు. ఈసంద ర్భంగా ఆమన మాట్లాడుతూ సివిల్ సప్లై కార్పొరేషన్లో పనిచేస్తున్న కార్మికుల వేతన ఒప్పందాన్ని అమలు చేయడంలో 8 నెలలుగా తాత్సారం చేస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో 268 స్టాక్ పాయింట్లు ఉన్నాయి వీటిలో ఐదు వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. కార్పొ రేషన్ ప్రారంభం నుంచి ప్రతి రెండేళ్లకు ఒకసారి కూలీ రేట్లు పెంపుదల జరుగుతుందని ఈ ఏడాది జనవరి నుంచి వేతన ఒప్పందాన్ని అమలు చేయాల్సిన 8 నెలలుగా కాలయాపన చేస్తూ కార్మికులను కష్టాలపాలు చేస్తోందని ఆమన ఆగ్రహం వ్యక్తంచేశారు.కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పాటు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, సివిల్ సప్లై కార్మికులుపి.సింహాచలం,త్రినాద్, గోవింద రావు, శంకర్, అప్పలరాజు, సత్తిబాబు పాల్గొన్నారు.

## గుత్తా ప్రభాకర్ చౌదరి సేవలు మరువలేనివి

### మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ



**అనకాపల్లి, వార్తావళి, ఆగస్ట్ 27:** తెలుగుదేశం పార్టీకి, అనకాపల్లి ప్రజలకు కీ"శే గుత్తా ప్రభాకర్ చౌదరి గారు"చేసిన సేవలు మరువలేనివి అని మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జ్ "శ్రీ పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. అనకాపల్లి నియోజకవర్గ ప్రజలతో" అన్నగా" పిలుప్పించుకున్నారని అన్నారు.నియోజకవర్గంలో పార్టీ పటిష్ఠకు కృషిచేసారని అన్నారు. ఈ రోజు గుత్తా ప్రభాకర్ చౌదరి పెద్దకర్మ సందర్భంగా "పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో "పట్టణ అధ్యక్షుడు నారాయణరావు ఆధ్వర్యం లో" నాయకులు వారికి నివాళులర్పించారు. ముందుగా వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బయ్యవరం గ్రామం," ప్రమీల రాణి గార్డెన్లో కుటుంబ సభ్యు లు ఏర్పాటు చేసిన సంస్మరణ కార్యక్ర మంలో" పాల్గొని, వారి కుటుంబ సభ్యు లకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రభాకర్ చౌదరి గారు లేనిలోటు పార్టీలో పూడ్చలేనిదని అన్నారు. రాష్ట్ర కార్యదర్శిగా, జిల్లా ఫుడ్ కమిటీ మెంబెర్గా," సభ్యునిగా" ఆయన చేసిన సేవలను నాయకులు గుర్తుచేసుకున్నారు. అన్న ఎన్టీఆర్ గారి పిలుపుమేరకు, పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి సేవలందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మళ్ళ సురేంద్ర, జోగి నాయుడు,బొలిశెట్టి శ్రీనివాసరావు, ఆళ్ల రామ చంద్రరావు,అర్రెపు కామేష్,పెంటకోట రాము, వేగి వెంకట రావు, దాడి జగన్, వేగి గోపి కృష్ణా,షేక్ బాబర్, అండిబోయిన శేషు,భాను చంద్ర, జొన్నాడ సురేష్,పెంటకోట సత్యనారాయణ,తాతా రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు అత్యుత్తమ పదవి

### బీసీ ఫెడరేషన్ పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షునిగా విల్లూరి పైడారావు



**అనకాపల్లి, వార్తావళి, ఆగస్ట్ 27:** ఉత్తమ సేవ లకు అత్యుత్తమ పదవి లభించింది. పట్టణా నికి చెందిన సామాజికవేత్త విల్లూరి పైడారా వుకు ఆలిండియా బీసీ ఫెడరేషన్ అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడి పదవి వరించింది. ఈ మేరకు ఆలిండియా బీసీ ఫెడరేషన్ చైర్మన్ జస్టిస్ చలమయ్య నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ విషయాన్ని పై డారావు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేసారు. పైడారావు అనకా పల్లి మున్సిపాలిటీ వైస్ చైర్మన్గా గతంలో పనిచేసారు. ఆ పదవికే వన్నె తెచ్చారు. కాగా ప్రజా, రైతాంగ సమస్యలపై ఆయన ఎన్నో ఉ ద్యమాలు చేసారు. సమాజంలోని ప్రజలు ఎదుర్కుంటున్న సమ స్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించటంలో ఆయన క్రియాశీకల పాత్ర పోషిస్తున్నారు. సమాజానికి ఆయన అందిస్తున్న సేవలను దృష్టిలో ఉంచుకుని బీసీ ఫెడరేషన్ పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్ష పదవికి ఆయన నియమితులయ్యారు. కాగా వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దాడి వీరభద్రరావుకు వియ్యంకుడిగా, వైసీపీ యువజన నేత దాడి జయవీర్కు మామగా ఆయన పట్టణవాసులకు సుపరిచితులు. నిరంతరం ప్రజా సమస్యలపై ఉద్యమించే పోరాట పటిమ ఉన్న పైడారావుకు ఈ బీసీ ఫెడరేషన్ పదవి దక్కటం పట్ల రాజకీయాలకు అతీతంగా పలువురు రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల నేతలు, బీసీ నాయకులు, పలువురు పట్టణ పుర ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పైడారావు మాట్లాడుతూ బీసీల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తానని పేర్కొన్నారు.

## గ్రామాల వారీగా ప్రత్యేక వైద్య శిబిరాలు



**కొయ్యూరు, వార్తావళి, ఆగస్ట్ 27:** మండలంలోని ప్రతి పంచాయతీ పరిధిలో జ్వరాలు విజృంభిస్తున్నాయి. ప్రతి ఇంట ఇద్దరు చొప్పున బాధితులు సమస్య ఎదుర్కొంటున్నారు. ఇటీవల ఎంపీ మాధవి పాడేరు ఐటిడిఎ.పిఒను వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కోరడంతో ఈ నేపథ్యంలో పిఒ ఆదేశాల మేరకు ప్రతి పిహెచ్సి పరిధిలో ఉన్న గ్రామాలు వారీగా ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి చికిత్స అందిస్తున్నారు. రాజేంద్రపాలెం పీ.హెచ్.సి పరిధిలో వైద్యాధికారి డా.దీరజ్ నేతృత్వంలో ప్రతిరోజు ప్రతి గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి రోగులకు వైద్యం అందిస్తున్నారు.రేవళ్లు పంచాయతీ నిమ్మలపాలెం గ్రామం లో 27 మంది ఇతర వ్యాదుల రోగులకు వైద్యం అందించారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరు కరిగించిన నీరు త్రాగాలని, పరిశు భ్రంగా పరిసరాలను ఉంచుకోవాలని, వైద్యాధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్టీ జే. ఆనంద్ ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వరద బాధితులకు అండగా ఉంటా

### ● నిర్వాసితులకు న్యాయం జరిగేలా చూస్తాం ● బి.సి సంక్షేమ శాఖ మంత్రి వేణు



**కూనవరం, వార్తావళి, ఆగస్ట్ 27:** గోదావరి వరదలు వల్ల నష్టపోయిన వారందరికీ న్యాయం జరిగేలా చూస్తామని బి సి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణు నిర్వాసితులకు హామీ ఇచ్చారు. బుధ్ వారం కూనవరం మండలంలోని వరద బాధితులను పరామ ర్శించారు. టేకులబోరులో వరద బాధిత మహిళలుతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వాసితులకు 25కేజీ ల బియ్యం, కిరోసిన్, ఆయిల్, కంది పప్పు, నిత్యావసర వస్తువులు పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టామని, అందరికి న్యాయం చేయడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు. అనంతరం కూనవరం పాత బస్ స్టాప్ సెంటర్ లో మంత్రి కార్ ను అడ్డుకున్నారు. పోలవరం నిర్వాసితు లకు వెంటనే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని, కూనవరంని మొదటి ఫేజ్ లో చేర్చి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. దీంతో మంత్రి మాట్లాడుతూ నిర్వాసితులకు న్యాయం జరిగేలా చూస్తామని, గత ప్రభుత్వం నిర్వాహకం వల్ల ఇలా జరిగిందని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని భరోసా కల్పించారు. ఈ పర్యటనలో అరకు ఎం.పి మాధవి, రంప చోడవరం ఎంఎల్ఏ ధనలక్ష్మీ, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, ఐటీడీఏ పి. ఓ వెంకట రమణ, వైస్సార్సీపీ నాయకులు మరియ దాసు, కోటయ్య, మురళి, రామలింగ రెడ్డి, చందు, అధికారులు పాల్గొన్నారు.

## నాగవంశీయుల కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వినతి

**భీమునిపట్నం, వార్తావళి, ఆగస్ట్ 27:** నాగ వంశీయుల కులానికి ప్రత్యేక కార్పోరేష న్ ఏర్పాటు దిశగా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవా లని నాగవంశం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గాడు అప్పల నాయుడు, విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు బుగత నరసింగరావు మంత్రిని కోరారు. ఈ మేరకు రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కూడా ఇదే సమస్య పై పలుమార్లు వి నతిపత్రం ఇచ్చినట్లు చెప్పారు. జగన్మోహనరెడ్డి గతంలో తన ఎన్నికల మ్యానిఫెస్టోలో భాగంగా తమ కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఇచ్చే అంశాన్ని పొందుపరిచినట్లు తెలిపారు.దీనిపై స్పందించిన మంత్రి తక్షణమే ఆ వినతిపత్రం ను సీఎం కార్యాలయానికి మెయిల్ ద్వారా పంపించారని వారు పేర్కొన్నారు. అంతేగా కుండా నాగవంశీ యుల కులానికి ప్రత్యేక కార్పొరేషన్ వచ్చే దిశగా తన వంతుగా తీ వ్రంగా కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాగవంశీయులు పాల్గొన్నారు.

## పేదల గృహ నిర్మాణానికి రూ.15.90 లక్షల సహాయం

**పెదవాల్తేరు, వార్తావళి, ఆగస్ట్ 27:** పేద ప్రజల గృహ నిర్మాణాల సహా యార్థం 39 మంది లబ్దిదారులకు 15 లక్షల 90 వేల రూపాయల సహాయాన్ని పలువురు ప్రజాప్రతినిధులు అందచేశారు. బుధవారం విజయరామాపురంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఆధ్వర్యంలో ఆ సంస్థ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖలోని మలబార్ స్టోర్ హెడ్ తాసిల్ అహమ్మద్ మాట్లాడుతూ ఇంటి ఇంటి నిర్మానాణానికి సహాయం తో పాటు 250 మందికి 2వేల రూపాయల చొప్పున అందచేశామన్నారు. తాము ప్రతి ఏటా లాభం లో 5శాతం వాటాను సేవకు వినియోగిస్తు న్నామన్నారు. తమ సంస్థ సి ఎస్ఆర్లో బాగంగా గత రెండు దశాబ్దాలుగా ఉచితంగా ప్రాణాధార మందుల సరఫరా, నిరాశ్రయులకు గృహ నిర్మాణం, మహిళా సాధికారత, విద్యార్థులకు స్కాలర్షిప్పుల అందజేత చేస్తున్నామన్నారు.

## అందుబాటులో అర్హుల జాబితా

**నాతవరం, వార్తావళి, ఆగస్ట్ 27:** ప్రభుత్వ నిబంధనల ప్రకారం డ్వాక్రా మహిళలకు వైయస్సార్ ఆసరా పథకంలో లబ్ధిదారులు జాబితా సిద్ధం చేసి సచివాలయాల్లో ఏర్పాటు చేసినట్లు వెలుగు ఏపిఎం పట్నాల మంగ తెలిపారు. మండల వ్యాప్తంగా అన్ని సచివాలయాల్లో వైయస్సార్ ఆసరా లబ్ధిదారుల జాబితాను అందుబాటులో ఉంచామన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తంగా మొత్తం 1600 డ్వాక్రా గ్రూపులు ఉంటే అందులో 1310 గ్రూపులకు చెందిన సుమారు 17,855 మంది పథకానికి అర్హత పొందారని, సుమారు రూ.38.58 కోట్లు రుణమాఫీ అవుతుందన్నారు. రుణమాఫీ సొమ్మును వచ్చే నెల 11వ తేదీన లబ్ధిదారుల బ్యాంకు ఖాతకు జమ చేయనున్నట్లు చెప్పారు. జాబితాల్లో అర్హుల పేర్లు నమోదు కాకపోతే ఈ నెల 28వ తేదీ లోపు నేరుగా తమకు ఫిర్యాదు చేయాలన్నారు.

# విశాఖపట్నం



35వ వార్డు వినాయక చవితి పండగ సందర్భంగా మూడు రోజులు ముందుగా. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 35వ. వార్డు వాణిజ్య విభాగ ప్రెసిడెంట్. నోట్ల రమణకి(పెద్ద రమణ) వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 35వ.వార్డు అధ్యక్షులు, కార్పొరేటర్అభ్యర్థి అలుపనకనకరెడ్డి నెలకు సరిపడే, రెండు బియ్యం బస్తాలు, రేషన్ ఇవ్వడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో వార్డు ప్రధాన కార్యదర్శి, ఆది విష్ణురెడ్డి, సౌత్, సేవ దళ ప్రెసిడెంట్, సుబ్బిరెడ్డి పాల్గొన్నారు.

- వార్తావళి, విశాఖ దక్షిణం

## 'కరోనా' మానవసంబంధాలను మంటకలుపుతోంది



**విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, ఆగస్ట్ 27:** కరోనా మహమ్మారి మానవసంబంధాలను మంటకలుపుతోందని కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కందుల నాగరాజు ఆవేదన వ్యక్తం చేసారు. వైరస్‌తో చనిపోయిన కుటుంబసభ్యుల అంతిమ సంస్కారాలను చేయకుండా వదిలివెళుతున్నారని, ఆరుగంటల తరువాత వైరస్ మృతదేహాల మీద ఉండదని వైద్యులు, వైద్య నిపుణులు చెప్పిన విషయాన్ని గుర్తుచేసుకొని వైరస్‌తో మృతిచెందిన రక్త సంబంధీకుల, బంధుమిత్రులకు గౌరవంగా అంతిమసంస్కారాలు చెయ్యాలని నాగరాజు కోరారు. ఈ విషయంలో ఎవరికి ఎటువంటి అనుమాలున్న తననుకాని,తన ట్రస్టు సభ్యులను సంప్రదిస్తే తగిన సూచనలు సలహాలు ఇచ్చి సహాయపడతామని నాగరాజు తెలిపారు. అలాగే అవసరమైనవారికి పీపీఈ కిట్లు సరఫరా చేస్తామని నాగరాజు హామీ ఇచ్చారు. పీపీఈ కిట్లు ధరించి మృతదేహాల వద్దకు వెళ్లినా ఏమికాదని తెలిపారు. ఇంతకాలం మనతో కలిసి జీవించి వైరస్‌తో చనిపోయిన కుటుంబసభ్యుల పట్ల అవమానకరమైనరీతిలో ప్రవర్తించి వారి ఆత్మకు క్షోభ కలిగేలా ప్రవర్తించవద్దని నాగరాజు కోరారు.

### 90వ వార్డులో పరిపాలనా వికేంద్రీకరణకు మద్దతుగా

## నిరసన కార్యక్రమం

**విశాఖపట్నం, పశ్చిమం, వార్తావళి, ఆగష్టు 27:** విశాఖకు పరిపాలన రాజధాని రావటంతో అడ్డుకుంటున్న విధానాన్ని నిరసిస్తూ వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త మళ్ల విజయ ప్రసాద్ ఆదేశాలు మేరకు 90వ వార్డ్ వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, కార్పొరేటర్ అభ్యర్థి చుక్క ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో బుచ్చి రాజుపాలెం ఎం.అర్.ఓ ఆఫీస్ వద్ద ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహంనకు వినతిపత్రం అందచేశారు. అనంతరం కూడలిలో కొంత సేపు ధర్నా చేసి, భారీ ర్యాలీగా వెళ్లి బుచ్చిరాజుపాలెం ఉన్న డా॥ బి.ఆర్ అంబేద్కర్, వై.యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పాలాభిషేకం చేసి పులామాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రియతమ ముఖ్యమంత్రి వై ఎస్ జగన మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుండి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని అలాగే పరిపాలన వికేంద్రీకరణ జరగాలని తలించి మూడు రాజధానులు ప్రతిపాదించటం జరిగిందని, ఈ ప్రతిపాదనను చాలామంది వారి స్వార్థ ప్రయోజనాల కోసం అడ్డుకుంటున్నారని అన్నారు. పరిపాలన రాజధానికి అన్ని విధాలుగా అరతగల నగరం విశాఖయె అని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభిప్రాయానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు ఒక వర్గ ప్రజలకే కొమ్ము కాస్తూ న్యాయస్థానాల ద్వారా రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను,ప్రజా సంక్షేమ పథకాలను,కుట్ర రాజకీయాలతో అడ్డుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శి ఎల్లపు వెంకటేశ్వర రావు, వార్డ్ ప్రధాన కార్యదర్శి దొడ్డి సతీష్, జస్వంత్, జగ్గారావు, వెంకట్ రావు పాల్గొన్నారు.

## బీజేపీలోకి భారీగా చేరికలు

**పిఠాపురం, వార్తావళి, ఆగస్ట్ 27:** పిఠాపురం నియోజకవర్గంలోని యు కొత్తపల్లి మండలం ఎండపల్లి గ్రామమునందు బిళ్ళ కుర్తి రామేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా అధ్యక్షులు చిలుకూరు రామ్ కుమార్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఎండపల్లి గ్రామం నుండి అధిక సంఖ్యలో బిజెపి అభిమానులు మన ప్రధాని నరేంద్రమోడీ దేశానికి చేస్తున్న సేవలు మరియు ఆయన తీసుకున్నఅనేక సాహసోపేతమైన నిర్ణయాలకు ఆకర్షితులై పిఠాపురం బిజెపి కార్యాలయానికి వచ్చి బిజెపి పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండల అధ్యక్షుడు జీలకర్ర సత్యనారాయణ పిఠాపురం టౌన్ అధ్యక్షుడు పసుపులేటి సత్య నారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి వి సూర్యనారా యణరాజు కే. తాతాలు, గరగ వీరబాబు, వాసంశెట్టి శ్రీనివాసరావు తదితర బిజెపి నాయకులు పాల్గొని కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి శుభాకాంక్షలు తెలియజేసారు.

## పేదలకి సహాయపడడం పూర్వజన్మసుకృతం



**విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, ఆగస్ట్ 27:** కష్టకాలంలో పేదలకి సహాయపడడం తన పూర్వజన్మసుకృతమని కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కందుల నాగరాజు అన్నారు. ఈ రోజు జీవీఎంసీ 32వ వార్డ్ పరిధిలో అనారోగ్యంతో మృతిచెందిన ఏ.రత్నం అనే వృద్ధురాలి కుటుంబసభ్యులకు అంతిమ సంస్కారాల కోసం ఆర్థిక సహాయం చేసారు. ఎప్పటినించో పేదలకు ఇటువంటి సహాయం చేస్తున్నానని, భవిష్యత్తులో కూడా చేస్తానని కందులనాగరాజు తెలిపారు. కరోనా వైరస్ భయంకరంగా వ్యాపిస్తోందని, ప్రజలు చాల జాగ్రత్తలు తీసుకోవాలని,అవసరం లేకుండా బయట తిరగవద్దని కందుల విజ్ఞప్తి చేసారు. ప్రజల కష్టాలను తన కష్టంగా భావించే సేవాతత్పరుడు కందుల నాగరాజు నూరేళ్ళు జీవించాలని భగవంతుడ్ని ప్రార్ధిస్తున్నామని, కష్టకాలంలో తమకు చేసిన సహాయానికి రత్నం కుటుంబసభ్యులు కృత్ఞతలు తెలిపారు.

## ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తా

### సబ్- ఇనస్పెక్టర్ ఉమామహేశ్వరరావు



**విశాఖపట్నం, ఉత్తరం, వార్తావళి, ఆగష్టు 27:** తనపరిధిలో చట్టాలను అతిక్రమించకుండా ప్రజలకు సేవచెయ్యడమే తనలక్ష్యమని విశాఖపట్నం ఒకటవ పట్టణ నేరవిభాగ సబ్-ఇనస్పెక్టర్ ఆర్.ఉమామహేశ్వరరావు అన్నారు. ఈ రోజు మీడియాతో మాట్లాడుతూ చట్టాప్రకారం విధులు నిర్వహిస్తానని చెప్పారు. పై అధికారుల సలహాలు సూచనలతో వారి ఉత్తర్వులమేరకు నేరాలను అరికట్టే విధంగా పనిచేస్తానని తెలిపారు. దొంగవ్యాపారాలు చేసేవారిపై ఎల్లప్పుడూ నిఘా ఉంచుతానని,నేరప్రవర్తన కలిగిన వారు,చిల్లరమరగా తిరుగుతూ ఇతరులను ఇబ్బందులకు గురిచేసే ఆకతాయిలపై కన్ను వేసి ఉంచుతామని ఉమామహేశ్వరరావు హెచ్చరించారు. నేరాలు చేసేవారు ఎంతటివారైనా చట్టప్రకారం చర్యలు తప్పవని,తన స్టేషన్ పరిధిలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేయడమే తన లక్ష్యమని,ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని ఉమామహేశ్వరరావు విజ్ఞప్తి చేసారు.

## క్రీడాకారుల నగదు ప్రోత్సాహకాలు 29 లోగా ఇవ్వాలి

### డివైఎఫ్ఐ డిమాండ్



**విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, ఆగస్ట్ 27:** విశాఖ నగరంలోని స్థానిక డివైఎఫ్ఐ కార్యాలయంలో డివైఎఫ్ఐ నగర కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. విలేకరుల సమావేశంలో డివైఎఫ్ఐ నగర కార్యదర్శి రాజు పాల్గొని మాట్లాడుతూ విశాఖ జిల్లాలోని 174 మంది క్రీడాకారులు గత సంవత్సరం కేంద్ర, రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచారు. వారిలో మొదటి స్థానంలో నిలిచిన వారికి 125000 రెండో స్థానంలో నిలిచిన వారికి 75000 మూడో స్థానంలో నిలిచిన వారికి 50 వేల రూపాయల ప్రోత్సాహక బహుమ తులుగా ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిం చింది. గత సంవత్సరం 2019 అక్టోబర్ నెలలో ఈ డబ్బులను విడుదల చేసినట్లు సమాచారం అయితే విశాఖ జిల్లాలోని క్రీడాకారులకు మొత్తం 51 లక్షల 2 వేల రూపాయలు అందించాల్సి ఉండగా కేవలం 11 లక్షల 56 వేల రూపాయలు మాత్రమే అందించారు. మిగిలిన 39 లక్షల 45 వేల రూపాయలను క్రీడాకారులకు అందించ కుండా సాంకేతిక లోపం వల్ల ఇవ్వలేక పోయాం అని జిల్లా అధికారులు తెలియజేస్తున్నారు. సాంకేతిక లోపాన్ని సరి చేయడానికి సంవత్సర కాలం పట్టిందా అని డివైఎఫ్ఐ నాయకులు ప్రశ్నించారు. కనీసం ఆగస్టు 29 జాతీయ క్రీడా దినోత్సవం రోజైన వారికి ఇవ్వాల్సిన ప్రోత్సాహక బహుమతులను ఇవ్వాలని లేని పక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో క్రీడాకారులు మరియు క్రీడా సంస్థలను, పి ఈ టి లను కలుపుకొని ఆందోళనకు దిగవలసి వస్తోందని జిల్లా అధికారులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే ప్రోత్సాహక బహుమతులు నిధులను విడుదల చేయాలని డివైఎఫ్ఐ విశాఖ నగర కమిటీ డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ నగర కార్యదర్శి రాజు ఉపాధ్యక్షులు బి.సుధ తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో వివేకానంద సంస్థ సేవా కార్యక్రమాలు

### కృతజ్ఞతలు తెలిపిన సంస్థ కార్యవర్గం



**విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, ఆగస్ట్ 27:** నిరుపేద కుటుంబాల ఆకలి తీర్చేందుకు మనసున్న దాతల సహకారంతో 160 రోజులుగా అలుపెరగకుండా రూ.21 లక్షల రూపాయలతో సేవా కార్యక్రమాలు 50 మంది దాతల సహకారంతో శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవ సంస్థ నిర్వహించిందని అధ్యక్షుడు సూరాడ అప్పారావు ఈ సందర్భంగా దాతలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. సంస్థ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరోనా వైరస్ విజృంభిస్తోన్న ప్రమాదకర పరిస్థితుల్లో అన్నార్తుల ఆకలి తీర్చేందుకు ప్రాణాలను సైతం పణంగా పెట్టి సేవా కార్యక్రమాల్లో వివేకానంద సేవా సైన్యం నిమగ్నమైనట్లు తెలిపారు. కరోనా మహమ్మారి కారణంగా జీవనోపాధి కోల్పోయి ఆకలితో అలమటిస్తున్న నిరుపేద కుటుంబాలకు శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ అండగానిలిచింద న్నారు. లాక్డౌన్,అన్ లాక్డౌన్ సమయంలో బియ్యం బస్తాలు, నిత్యావసర వస్తువులు,కూరగాయలు, పండ్లు, రొట్టెలు, భోజనాలు, ఆహారపదార్థాలు అందజేసి వారి ఆకలి తీర్చి " భయం వద్దు మేమున్నామంటూ" తమ సంస్థ భరోసా కల్పించిందన్నారు. వివేకానంద సంస్థ సభ్యులు రాత్రి, పగలు తేడా లేకుండా160 రోజులుగా అలుపెరగకుండా శ్రమిస్తున్నారని, కరోనా నిబంధనలు నిబంధనలు పాటిస్తూ ప్రతీ నిరుపేద కుటుంబం ఇంటికే వెళ్లి బియ్యం బస్తాలు, కూరగాయలు, నిత్యావసర వస్తువులు, పండ్లు, అందించి వారి ఆకలి తీర్చారు. ప్రభుత్వ ప్రసూతి గోస ఆసుపత్రిలోని గర్భిణీలకు బాలింతలకు,వారి సహాయకులకు, భవన నిర్మాణ కార్మికులకు, రిక్షా కార్మికులలకు, ఆటో కార్మికులలకు, క్యాబ్ డ్రైవర్లకు, కూలీలకు, రైతులకు, పారిశుధ్య కార్మికులకు, పోలీసులకు, ఆరోగ్య సిబ్బందికి, హమాలీలకు,చేపలు అమ్ముకునే మత్స్యకార మహిళలకు అల్పాహారాలు, భోజనాలు రాగిజావ, పండ్లు, హార్లిక్స్ అందజేశారు. ఈ సేవా కార్యక్రమాలకు సాయం అందించిన మనసున్న దాతలు వైసిపి దక్షిణ సమన్వయకర్త, విశాఖ మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ మాజీ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్, కంచర్ల రామకృష్ణ ట్రస్టు, విశాఖ అన్నదాత మట్టపల్లి హనుమంతరావు, ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ జహీర్ అహ్మద్, లీడర్ దినపత్రిక ఎడిటర్ వి. వి. రమణ మూర్తి, వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, ప్రముఖ సంఘ సేవకులు ఏం. సత్యనారాయణ రాజు, వంకాయలు తాతాజీ, గాయత్రి పరివార్, అక్షయపాత్ర ఫౌండేషన్, ప్రముఖ సంఘ సేవకులు విల్లూరి భాస్కర రావు, కొల్లి సింహాచలం, డి ఎస్ అగర్వాల్, ఎన్.ఎన్.ఎస్ పాత్రుడు, చింతపల్లి పోతరాజు, అచ్చిరాజు మిత్రబృందం, ఇల్లరాజు, రవీంద్ర భరత్ మణికుమార్, ముజీఫ్ ఖాన్, వంటి మనసున్న 50మంది దాతలు సాయం అందించారని అధ్యక్షుడు సూరాడ అప్పారావు తెలిపారు. దాతల పేర్లను సంస్థలోని బోర్డుపై లిఖించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. నిరుపేద కుటుంబాల ఆకలి తీర్చేందుకు మనసున్న దాతలు ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## డాక్టర్ పురుషోత్తం కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



**విశాఖపట్నం, ఉత్తరం, వార్తావళి, ఆగస్ట్ 27:** గురువారం నగరంలోని దస్పల్లా హిల్స్‌లో డాక్టర్ పురుషోత్తం కుటుంబ సభ్యులను పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఏఎంసి ప్రిన్సిపాల్, కేజీహెచ్ సూపరిండెంటెంట్ డాక్టర్ సుధాకర్ పరామర్శించారు. డాక్టర్ పురుషోత్తం కరోనాతో మృతి చెందిన విషయం తెలిసిందే. డాక్టర్ పురుషోత్తం మృతి చాలా బాధాకరమని, ఆయన సమాజానికి ఎంతో సేవచేశారన్నారు. కరోనా వారియర్ గా సేవలందిస్తూ మృతి చెందడం అందరినీ కలచివేసిందన్నారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. కోవిధ్ సమయంలో వైద్యులు దేవుళ్ళతో సమానమని, కరోనా సేవలు అందిస్తున్న వైద్యులకు ఎంత సహాయం చేసిన తక్కువే నన్నారు. డాక్టర్ పురుషోత్తం కుటుంబానికి ప్రభుత్వం నుంచి రూ. 50 లక్షలు సహాయం అందించాలని సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశించారని మంత్రి తెలిపారు. కోవిడ్ సేవలు అందిసున్న వైద్యులకు పూర్తి స్థాయిలో భద్రత భరోసా ఇవ్వాలని సీఎం ఆదేశించారని ఆ మేరకు పురుషోత్తం కుటుంబానికి రూ.50 లక్షల సహాయాన్ని కూడా అందిస్తారని మంత్రి వెల్లడించారు.

## పోలీసులపై దురుసుగా ప్రవర్తించిన పాత్రికేయులపై కేసు నమోదు

**గాజువాక, వార్తావళి, ఆగస్ట్ 27:** మద్యం సేవించి విదులు నిర్వహిస్తున్న పోలీసులపై దురుసుగా ప్రవర్తించిన పాత్రికేయులపై హార్బర్ పోలీసులు కేసు నమోదు చేసారు. ఇందుకు సంబందించి క్రైం డి.సి.పి సురేష్ బాబు మిడియా సమవేశంలో వివరాలు వెల్లడించారు. కాన్వెంట్ కూడలి వద్ద బుదవారం సాయంత్రం సుమారు 4 గంటల ప్రాంతంలో సిగ్నల్ పడటంతో రహదారిపై వాహనాలు నిలిపి వున్నాయి. ఈక్రమంలో గాజువాక మీదుగా వేగంగా వచ్చిన ద్విచక్ర వాహనం ఆగివున్న కారును బలంగా డీకొంది. ఈవిషయమై అక్కడ విదులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులు ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరు వ్యక్తులు పళ్ల గోవిందరావు, సి.హెచ్ సర్వరావులను ప్రశ్నించడంతో తాము పాత్రికేయులమంటూ పోలీసులపై దురుసుగా ప్రవర్తించారు. దింతో ట్రాఫిక్ పోలీసులు ఉన్నతాధికారులకు పిర్యాదు చేయడంతో విచారణ జరిపిన పోలీసులు వారు మద్యం సేవించి వాహనం నడువుతున్నట్లు గుర్తించారు. ఇరువురు పాత్రికేయులుగా గుర్తించిన పోలీసులు వారిపై మద్యం తాగి వాహనం నడిపినందుకు, కార్ కి డాష్ ఇచ్చి నందుకు, అది అడిగిన పోలీసులపై దౌర్జన్యం చేసినందుకు మొత్తం నాలుగు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి వారిని రిమాండుకు తరలించినట్లు వెల్లడించారు.

## హిందూ పండగలపై ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలి

### కేశరీయా హిందూ వాహిని



**విశాఖపట్నం, పశ్చిమం, వార్తావళి, ఆగష్టు 27:** హిందూ పండగల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరివిడనాడి ప్రజల మనోభావాలను పరిగణలోనికి తీసుకోవాలని కేశరీయా హిందూ వాహిని విశాఖ నగర శాఖ కోరింది. ఈ రోజు నగరంలో ఆసమ్ లైఫ్ ఆక్యూపంక్చర్ అండ్ హెల్త్ పార్క్ నందు కేశరీయా హిందూ వాహిని విశాఖ నగర శాఖ ప్రధానాధికారుల సమావేశంలో నిర్మాణాత్మకమైన ఆలోచనలతో భవిష్యత్తులో ముందుకువెళ్లాలని నిర్ణయించారు. డిఎస్ వర్మ ఆదర్యంలో జరిగిన ఈ సమావేశంలో గో సంరక్షణ, హిందూధర్మ పరిరక్షణ. హిందూ దేవాలయాల నిర్వహణ తదితర విషయాలలో ప్రభుత్వాలు సానుకూలంగా వ్యవహరించాలని కోరారు. పండుగలపై ఆధారపడి చాలామంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందుతున్నారని, కరోనా మహమ్మారివల్ల అనేక పండుగలు ఇళ్లలోనే జరుపుకునే దుస్థితి తలెత్తిందని వాపోయారు. ఉపాధిలేక అనేక మంది అర్ధాకలితో బతుకుతున్నారని కనీసం దసరా పండుగకు ముందస్తు అనుమతిని ఇచ్చేలా విధానాలు రూపొందించాలని కోరారు. తద్వారా అనేక మందికి ఉపాధి దొరుకుతుందని తెలిపారు. హిందూ రక్షణ కోసం కేశరీయా హిందూ వాహిని ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని డిఎస్ వర్మ చెప్పారు. ఈ సమావేశంలో నగర అధ్యక్షుడు శ్రీనివాసరావు, మహిళామోర్చా అధ్యక్షురాలు డాక్టర్ సునీతా,సభ్యులు దువ్వికాళీప్రసాద్,కె పాపారావు, ఏరాజేశ్వరి, కె వీఎస్ గురుగోవింద్ సింగ్, దివాకర్ రావులు పాల్గొన్నారు.

## కళాకారులను ప్రభుత్వమే ఆదుకోవాలి

### మంత్రి అవంతిని కలిసి వినతిపత్రం



**విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, ఆగస్ట్ 27:** కరోనా నేపథ్యంలో గత ఐదు నెలలుగా సాంస్కృతిక ప్రదర్శనలు లేక ఉపాధి కోల్పోయి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న రాష్ట్రంలోని కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని రాష్ట్ర సాంస్కృతిక శాఖామంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావును చెన్నా తిరుమలరావు కోరారు. బుధవారం ఉదయం సీతమ్మధారలోని మంత్రిని వారి నివాసంలో ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు ఓ వినతిపత్రాన్ని అందజేశారు. కోవిడ్ -19 లాక్ డౌన్ తదనంతర పరిణామాల వల్ల రాష్ట్రంలోని సంప్రదాయ, జానపద వృత్తి కళాకారులకు పూట గడవడమే కష్టం అవుతుందని పేర్కొన్నారు. ఇటువంటి కష్ట పరిస్థితులనుంచి కళాకారులను ఆదుకొని జీవనభృతి కల్పించాలని కోరారు. ముఖ్యంగా కళాకారుల కుటుంబానికి హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, అర్హులైన కళాకారులకు పక్కాగృహాలు ఇప్పించాలని , 50 ఏళ్లు దాటిన వృత్తి కళాకారులకు నెలవారి పింఛన్ ఇప్పించాలని, పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చేవరకు కళాకారులకు నిత్యావసర వస్తువులు ఇవ్వాలని, కోవిడ్ -19 బారిన పడ్డ కళాకారులకు మెరుగైన వైద్యసాయం అందించాలని, రాష్ట్రంలోని 13 జిల్లాల కళాకారులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలన్న వినతిపత్రం ద్వారా తెలిపారు. గత ఏడాది జరిగిన భీమిలి ఉత్సవ్ లో ప్రదర్శనలు ఇచ్చిన కళాకారులకు పెండింగ్‌లో ఉన్న పారితోషికాలు తక్షణమే విడుదల చేయాలని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కళాకారుల డిమాండ్‌ను క్షుణ్ణంగా పరిశీలించామని సిఎం జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రజా గాయకుడు దేవిశ్రీ, దర్శకులు ఉప్పిలి శ్రీకాంత్, వ్యాఖ్యాత హేమాంజలి పాల్గొన్నారు.

Printed, Published and Owned by B.V.Subrahmanyam, RK Printers, 49-23-27-1 Lalitha Nagar, Flot No: 101, Sai Tirumala Enclave, Visakhapatnam - 530016 Andhra Pradesh.
Editor B.V.Subrahmanyam, RK Printers, 49-23-27-1 Lalitha Nagar, Flot No: 101, Sai Tirumala Enclave, Visakhapatnam - 530016 Andhra Pradesh. Email : bulusu009@gmail.com, Cell : 8500159006